నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం నవంబర్ 19, 2024

స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ శాఖ అధ్యక్షుడు అనిల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాల శరణ్యమని సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ మండల కార్యదర్శి నలిగంటి అనిల్ అన్నారు. సోమవారం ఖిలా వరంగల్ శాఖ మహాసభ రామకష్ణ, వసంతల అధ్యక్షతన నళిగంటి అనిల్ ముఖ్యఅతిథిగా హాజం యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రజా సమస్యలు పరిక్షించ



డంలో విఫలం చెందారన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానం చేసి 10ఏళ్లలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరమ్మతులు చేసి అర్హులైన పేదలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ శాఖ తరపున పోరాడుతామన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఖిలా వరంగల్ స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తీర్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం ఖిలా వరంగల్ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా నళిగంటి అనిల్ సహాయ కార్యదర్శిగా కొంపెల్లి అనిత సభ్యులుగా రామకష్ణ, వసంత, మేకల బాబు, కరుణాకర్, కొంపల్లి బాబు, రమేష్ లను ఎన్నుకున్నారు.

జీడబ్ల్యూఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసి కాంట్రాక్టర్ల ప్రెసిడెంట్ కర్రు రమేష్

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎంసి పరిధిలోని కాంట్రాక్టర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జీడబ్ల్యుఎంసీ కాంట్రాక్టర్ల అధ్యక్షులు కర్రు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెండేండ్లుగా సీఎం గ్రాంట్ ఫండ్స్ బిల్స్ రాక తీవ్ర ఇబ్బందులు పడు తున్నన్నామని చెప్పారు. రూ.35 కోట్లు సీఎంఎ గ్రాంట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయ



న్నారు. పట్టణ ప్రగతి గ్రాంట్ ప్రభుత్వము నుండి రాక 18 నెలలు అవుతుందని, ఇప్పటికీ రూ.20 కోట్లు జీడబ్ల్యూఎంసి లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జీవో నెంబర్ 65బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గతేడాది నుంచి జనరల్ ఫండ్ పనులు చేసినప్పటికి కమిషనర్ బిల్లులపై పాస్ ఆర్డర్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా రూ.40 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ 15 ఫైనాన్స్ పేమెంట్స్ గత సంవత్సరం నుండి స్టేట్ ఫైనాన్స్ నుండి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, సీఎం రాకతో నైనా కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూ ఎంసి కాంట్రాక్టర్ల వైస్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, జనరల్ సెక్రటరీ గొలుసుల సంపత్, జాయింట్ సెక్రటరీ అప్పల శ్రీనివాస్, ట్రెజరర్ మాధవ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగం-అనర్థాలపై ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

దీవెన ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రలంఒని హై స్కూల్ విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగం-అనర్థాలపై సోమవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా ప్రథమ బహుమతిని మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి శ్రీజ, చిత్ర లేఖనం పోటీలో ద్వితీయ బహు మతిని కళ్యాణ్ కష్ణ బహుమతిని



గెలుపొందారు. గైడ్ టీచర్లుగా పిన్నింటి బాలాజీరావు, జి సుందర్ లు ఉన్నారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపిక, బహుమతులను విద్యార్థులకు బహుకరించనున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్ ,కె.సంతోష్ కుమార్, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి,కె. మాధవి, వర్థెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మహిళలు విజయం సాధిస్తూ ముందుకెళ్లాలి

తహసీల్దార్ ఫణికుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళలు విజయం సాధిస్తూ ముందుకెళ్లాలని తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. సోమవారం మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వకసభను సమైఖ్యా అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తహసీల్దార్ ఫణి కుమార్ మాట్లాడారు. మహిళలు



సామాజికంగా, సంఘటితంగా, ఆర్థికంగా, ఆదాయ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో, మార్గదర్శకంగా ఉంటూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణకు, సామాజిక గ్రామీణ అభివృద్ధిలో మహిళలు క్రియాశీలకపాత్ర వహిస్తున్నారని, ఇందిరా మహిళాశక్తి ద్వారా ప్రత్యేక క్యాంటీన్లు మిల్క్‌పార్లర్లు, పౌల్ట్రీని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏఎస్సై లక్ష్మణా మూర్తి, ఏపియం ముక్కెర ఈశ్వర్, సీసీలు వివోఏలు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టుకు రూ.205 కోట్లు విడుదల చేసినందుకు

సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రంలోని రెండో రాజధాని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని మామునూర్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.205కోట్లు విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు



పాలాభిషేకం చేశారు. అనంతరం మామునూరు వద్దకు చేరుకుని రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుధీర్‌గౌడ్, నాయకులు పత్రి భాను ప్రసాద్,సిలివేరు శ్రీధర్‌యాదవ్, చీటూరి రాజుకుమార్, విలాసారపు వెంకన్న సాయికుమార్, కుమార్‌స్వామి, తూళ్ల రవి, చింత ప్రకాష్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం కొంకపాక క్రాస్ రోడ్ శివారులో సోమవారం ఆగి ఉన్న ట్రాక్టర్ కు ద్విచక్ర వాహనం పై వెలుతున్న బీహార్ కు చెందిన ఓ వ్యక్తి ఢీ కొట్టగా తీవ్ర గాయాల పాలయ్యాడు.వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన షెడ్యూల్

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి హనుమకొండకు మంగళవారం రానున్నారు. ప్రజా పాలన, ప్రజావిజయోత్సవాలు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వరంగల్‌కు మంగళవారం మధ్యాహ్నం 2:30గంటలకు కుడా గ్రౌండ్‌కు హెలిప్యాడ్ ద్వారా చేరుకుంటారు. 2: 30 నుంచి 3:10 వరకు కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం, అనంతరం ఆర్ట్స్ సైన్స్ సైన్స్ కాలేజ్ మైదానం కు 3: 10 నుండి 30:20 కి చేరుకుంటారు.3:20 నుంచి 3:50 స్టాల్స్‌ను దర్శించి, స్వయం సహాయక బందాలు, ఎంఎస్, జడ్ ఎస్ తో మాట్లాడుతారు.3:50 నుంచి 3:55 వరకు జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్రీయ గీతం ఆల పిస్తారు. 3: 55 నుంచి 4:00 గంటల వరకు ప్రభు త్వ సీఎస్ శాంతి కుమారి స్వాగతం పలుకుతారు. 4:00 నుంచి 4:20 వరకు మంత్రుల ప్రసంగం, 4:20 నుంచి 4:30 వరకు ఇందిరా మహి ళా శక్తి భవన్, ట్రాన్స్ జెండర్ క్లినిక్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు శంకుస్థాపన, చెక్కుల పంపిణీ, డిస్కం, ఆర్టీసీతో ఎంఓయూ ప్రవేశపెడతారు. సాయంత్రం 4:30 నుండి 4:40కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రసంగం, 4:40 నుంచి ఐదు గంటలకు రేవంత్‌రెడ్డి ప్రసంగం, ఐదు గంటలకు ఓటాఫ్ థాంక్స్ హనుమకొండ కలెక్టర్ చెప్పనున్నారు.

కాంగ్రెస్‌లో బిగ్ ఫైట్

అలిగిన కొండా
'దూరం దూరంగా దొంతి'
సమన్వయానికి 'వేం' తంటాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో వరంగల్ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలకు మధ్య అంతర్గత విభేదాలు కాస్తా బహిర్గతమయ్యాయి. సోమవారం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 'ఇందిర మహిళాశక్తి' సంఘాల ఉత్పత్తుల మేళాను మంత్రి కొండా సురేఖ ప్రారంభించాల్సి ఉండగా విభేదాలతో మంత్రి అలిగింది. ఈ విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తాజాగా కాంగ్రెస్ భవన్‌లో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పిలవలేదన్న నెపంతో మంత్రి సురేఖ గైర్హాజరయ్యారు. విలేకరుల సమావేశం అనంతరం ఎమ్మెల్యేలందరూ మానుమూరు వద్దకు వెళ్లి విమానాశ్రయ పునరుద్ధరణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.205 కోట్లను విడుదల చేసినందుకు సీఎం ఛాయాచిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల విషయం కనీసం తనకు తెలపకుండానే చేయడం పట్ల మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో మహిళల ఉత్పత్తుల మేళాను మంత్రి ప్రారంభించాల్సి ఉండగా మంత్రి ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. దీంతో అధికారులు చాలా గంటలపాటు వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మేళాను ప్రారంభించారు. మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌కు హాజరు కాకపోవడం, మేళా ప్రారంభించాల్సి ఉండగా ప్రారంభించక పోవడం కాంగ్రెస్ పార్టీలో చర్చకు దారితీసింది. ఇదే





క్రమంలో సాయంత్రం ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించి విలేకరులతో మాట్లాడడానికి సన్నద్ధమయ్యారు. స్థానిక మంత్రి కొండా సురేఖ లేకపోవడాన్ని గుర్తించి హుటాహుటిన రావాల్సిందిగా మంత్రిని ఆహ్వానించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆయన ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాడని మంత్రి వ్యాఖ్యానించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, వేం నరేందర్‌రెడ్డిలు స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డితో ఈ విషయంపై చర్చించారు. ఈ విషయమై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అయితే మీ ఇష్టం వచ్చినట్లు నడుపుకోండి అంటూ అక్కడ నుండి వెళ్లిపోయే క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, వేం నరేందర్‌రెడ్డి వారించి ప్రెస్‌మీట్‌లో మంత్రి సురేఖతో పాల్గొనేలా చేశారు. ఇదిలా ఉండగా విలేకరుల సమావేశం ప్రారంభం కాగానే ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అత్యవసర పని ఉందని చెప్పి ప్రెస్‌మీట్ నుండి వెళ్లిపోయారు. ఈ పరిణామాలన్నీ సీఎం పర్యటనకు ఒక్కరోజు ముందు జరగడం కాంగ్రెస్ పార్టీలోని క్రియాశీలక నాయకులకు మింగుడుపడడం లేదు. గత కొన్ని నెలలుగా మంత్రి కొండా సురేఖకు, ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయడానికి సైతం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు తీవ్రంగా ప్రయత్నించిన విషయం విధితమే.

ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ రంగ ప్రవేశం చేసి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చించి సమస్యను సద్దుమణిగేలా చేశారు. ఈ కీలక పరిణామం చోటు చేసుకున్న తరువాత ముఖ్యమంత్రి పర్యటనకు ముందురోజు ఇంత బహిరంగంగా మంత్రి సురేఖ, ఎమ్మెల్యేల మధ్య వైరుధ్యాలు రచ్చకెక్కడం పార్టీ, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతుందని రాజకీయపండితులు వ్యాఖ్యానిస్తున్నారు.

దూరం దూరంగా దొంతి...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతీసారి దూరం దూరంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్న సందర్భంలోనే రేవంత్‌రెడ్డి పాదయాత్రను నర్సంపేట నియోజక వర్గంలో కొనసాగనీయక పోవడం తెలిసిందే. వరంగల్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన ప్రతీ సందర్భంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆ కార్యక్ర మాలన్నింటికీ దూరంగానే ఉన్నారు. దొంతి మాధవరెడ్డి వైఖరి నర్సంపేట కాంగ్రెస్ శ్రేణులకు కూడా అర్థంకావడం లేదు. మంగళవారం జరగ నున్న సీఎం బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలందరు వచ్చినా దొంతి మాధవరెడ్డి మాత్రం ఈ ఏర్పాట్లలో ఎక్కడా కనిపించక పోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

యథేచ్ఛగా 'నాలా' ఆక్రమణ..!

నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ ఉదాసీనతా..
వరద ముంపుతో తిప్పలు..
'నైడ్రా'ను స్వాగతిస్తున్న జనం
ఫిర్యాదులపై తేల్చని అధికారులు

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో వరద కాల్వలు (నాలా) ఎక్కడిక్కడా ఆక్రమణకు గురైతున్నాయి.. కాల్వా లపై యథేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నా అధికారుల పట్టింపు కొరవడింది.. మూత పడుతున్న వరద కాల్వలతో ప్రతి యేటా వర్షకాలంలో ముంపు బారిన పడి జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక దఫాలుగా ఫిర్యాదులు చేసినా ఆక్రమణలు ఆపడం లేదని బాధిత ఫిర్యాదుదారులు వాపోతున్నారు. ఇదే కోవలో పట్టణంలోని ద్వారకపేట బైపాస్ రోడ్డులో ఎంఆర్ ఫంక్షన్‌హాల్ పక్కన 'నాలా'ను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతుండడం వెలుగు చూసింది. పట్టణంలోని అధిక భాగం వరద అంతా కుమ్మరికుంటకు చేరుకొని అక్కడి నుంచి దాదాపు 2 కిలో మీటర్ల పొడువున 33 అడుగుల వెడల్పు కలిగిన నాలా నుంచి వరద ప్రవాహం బైపాస్ రోడ్డులోని కల్వర్టు కింది భాగం నుంచి వెళ్తుతుంది. బైపాస్ రోడ్డు పక్కన సర్వే నెంబర్ 253, 254 పరిధిలోని నాలాను ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. ఇటీవల ఉన్నా ఆ కాస్తా నాలాపై మొరంతో చదును చేసి నిర్మాణాలు చేపడుతుండడం కన్పించింది. దానిపై మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతి కూడా లేదు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న అతి విలువైన దాదాపు 20 గుంటల విస్తీర్ణంలో నిర్మాణం యథేచ్ఛగా సాగుతుంది. ఈ అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉధాసీనతగా వ్యవహరిస్తుండడం వల్లనే అక్కడికక్కడా నాలాలు





మూతపడి వరదతో ముంపు భారిన పడాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నాళ్ల క్రితం పలువురు ఫిర్యాదులు చేయగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ధాంచేందుకు ప్రయత్నిగా అడ్డుకున్నారు. దీనికి ద్వారకపేట శ్మశానవాటిక రోడ్డు వివాదం కూడా దీనికి తోడైంది. పలుకుబడిన కొందరు నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకరావడంతో అధికారులు వెనక్కి తగ్గినట్లు తెల్సింది. ఇప్పటికైనా నాలాకు హద్దులు నిర్ధారించడంతో పాటు శ్మశానవాటి రోడ్డు వివాదం కూడా పరిష్కారించాలనే డిమాండ్ వెలువడుతున్నాయి. ఇందుకోసం రెవిన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమ న్వయంతో సర్వే చేపట్టినట్లయితే నాలా ఆక్రమణ లను అరికట్టడంతో పాటు శశ్మానవాటిక రోడ్డుకు పరిష్కారం చూపుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉంటే నర్సంపేట మున్సిపల్ పరిధిలో శాశ్వతంగా అక్రమ కట్టడాలు, నాలాల ఆక్ర మణలు సమర్థవంతంగా అరికట్టడానికి హైద రాబాద్ మహానగరంలో అమలు చేస్తున్న 'హైడ్రా' తరహాలో 'నైడ్రా' ఏర్పాటు అనివార్యంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌లు వెలువడుతున్నాయి.

సర్వే చేసి ఆక్రమణలు అరికడుతాం

ద్వారకపేట బైపాస్ రోడ్డు పక్కన నాలాను ఆక్రమించి నిర్మాణం చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. వరద కాల్వలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు. ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వయంతో సంబంధిత రికార్డుల ఆధారంగా కుమ్మరికుంట భౌతిక వరదను నిర్ధారిస్తాం. అక్రమ కట్టడాలను నిలుపుదల చేయడానికి చర్యలు చేపడుతాం.

రాజేష్ (తహసిల్దార్, నర్సంపేట)



సహకార సంఘంలో ఏం జరుగుతోంది?

పంటకు ముందు ఇవ్వాల్సిన లోన్లు..
పంట పూర్తయిన తరువాత ఇస్తారా..
ఈ లోన్లు కొంత మంది పాలకవర్గ సభ్యుల పర్సంటేజి కోసమా ?

నవతెలంగాణ-చెన్నారావుపేట


మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కాపాడేదెవరని రైతులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. పంటకు ముందు ఇవ్వాల్సిన లోన్లు, పంట పూర్తి అయిన తర్వాత ఇస్తే ఎలా అని, అది కూడా కొంత మంది పాలకవర్గ సభ్యులు కమిషన్ల కక్కుర్తి కోసం లోన్లు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నారావుపేట సొసైటి పరిధిలోని ముదిగొండ గ్రామంలో నిర్మిస్తున్న గోదాంకు సహకార శాఖ అధికారుల అనుమతి లేదు అని, అయిన పాలకవర్గ సభ్యుల సొంత ఖాతాలోకి డబ్బులు వేసుకొని అక్రమంగా నిర్మిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజపల్లె గ్రామంలో నిర్మించిన గోదాం ఓపెనింగ్‌కు ఐదు లక్షల రూపాయల ఖర్చు చేయడం ఏంటని విస్మయం వ్యక్తం చేస్తున్నారు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరుగుతున్నా సహకార శాఖ అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



పెట్రోల్ పంపు బకాయి, వెహికిల్ లోన్లు, ఎల్‌టి లోన్లతో మొత్తం కలిపి 4కోట్ల బకాయి వున్న పాలకవర్గ సభ్యులు వసూలు చేయడంలో విఫలం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ సహకార సంఘంలో 60శాతం రైతులకు నేరుగా డబ్బులు ఇచ్చే వారని, 40శాతం ఎరువులు ఇచ్చేవారని రైతులు అనుకుంటున్నారు. 2012 నుండి 2024 మధ్య కాలంలో కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్న, సహకార అధికారులు ఇప్పటికైనా నిబంధనల ప్రకారం విచారణ జరిపి కోట్ల రూపాయల అవినీతిని అరికట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కమ్యునిస్టు పార్టీలు ఎన్నో త్యాగాలు చేసి నిర్మించిన సొసైటిని ముందు తరాలకు ఉపయోగపడేలా సహకార సంఘం వుండాలని రైతులు చర్చించుకుంటున్నారు.

పాలకవర్గాన్ని భర్తరఫ్ చేయాలి : పత్తి అనంతరెడ్డి

ప్రస్తుతం వున్న పాలకవర్గాన్ని బర్తరఫ్ చేసి ప్రత్యేక అధికారిని నియ మించాలి. కష్టపడి పంట పండించే రైతులకు రు ణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, పాలక వర్గ సభ్యులు తీర్మానం మాత్రమే చేయా లని, కానీ ఇక్కడ కార్యాల



యంలో కూర్చొని వారికి నచ్చిన వారికి రుణాలు మంజూరు చేయడం సిగ్గుచేటు.

వరాల జల్లుల్లో వరంగల్ నగరం

ఓరుగల్లు నగరానికి అధునాతన అంగులు
నూతన ఒరవడి చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 4170 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు.త్రి నగర వాసుల చిరకాల వాంఛ ను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సాధించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. రూ. లి4170కోట్లతో సాగె మాస్టర్ ప్లాన్ ద్వారా నగరానికి మూడు దశల్లో జరిగే పనులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, భారీ వర్షాలలో కూడా నీటి పారుదల, మంచి నీటి సరఫరా వ్యవస్థలు,నీటి వనరుల పునరుజ్జీవనం, జలాశయ నిర్వహణ ప్రణాళిక,బ్లూ-గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూపకల్పన, పవర్, టె ఇంటర్నెట్ మొదలైన సేవల కోసం భూగర్భ నాళాలు పనులు సాగనున్నాయి.

మృతుల కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కృష్ణానగర్‌లో ఇటీవల మృతి చెందిన మేకల దూడయ్య, దుడ్డు కొమురయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కార ణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలు సుకున్నారు. బాధిత కుటుంబా



లకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గూడ సుదర్శన్‌రెడ్డి, పసునూరి సారంగపాణి, దోనికెల మల్లయ్య, మోహన్‌యాదవ్, మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళాశక్తి సంబరాలపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా మండల కేంద్రం లోని మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశాన్నిఏపీఎం తోటకూరి కష్ణమూర్తి ఆధ్వర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎజెండా ఏర్పాటు చేసుకున్నారు. తీర్మానాలు చేసుకున్నాం సంఘంలో లేని వారిని సంఘాలలో చేర్పించటం, ఋణ




బీమా పథకం మహిళా సంఘాల సభ్యులందరికీ అవగాహన కల్పిండం, ప్రమాద భీమా పథకం గురించి మహిళా సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించడం, అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలల యూనిఫాంల తయారీ గురించి, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజీ కార్యక్రమం, వడ్డీలేని ఋణాలు, ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు, జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక సమావేశంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు అబ్బరబోయిన నాగమణి, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు రమాదేవి, సుధాకర్, కాంతయ్య రాధిక, అరుణ, లత, భాగ్యలక్ష్మి అన్ని గ్రామాల వీవో అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

షాట్ సర్క్యూట్‌తో ఇంట్లోని వస్తువులు, నగదు దగ్ధం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని గుబ్బటితండాలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ కావడంతో ఇంట్లో వస్తువులు నగదు దగ్ధమయ్యాయి. గుబ్బెటితండాలో బానోతు పద్మ వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాగానే అన్ని కాలి పోయినట్లు బాధితురాలు తెలిపింది. పెంకుటింట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఇంట్లో వస్తువులన్నీ



కాళీ బూడిద అయ్యాయని స్థానికులు తెలిపారు ఇంట్లో ఉన్న బియ్యం బట్టలు మంచం కాలిపోయాయని, ధాన్యం అమ్మగా వచ్చిన నగదు లక్ష రూపాయలు కాలిపోయినట్లు బాధితురాలు బానోతు పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, తనకు ఎలాంటి ఆధారం లేదని, ఇద్దరు పిల్లలతో కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బానోతు పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

వ్యవసాయంపై విద్యార్థుల సర్వే



నవతెలంగాణ-దామెర

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దామెర మండలం పులుకుర్తి గ్రామ రైతువేదికలో వరంగల్ వ్యవసాయ కళాశాల నుండి శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు గ్రామాన్ని సందర్శించి పంటలను పర్యవేక్షించి అనంతరం రైతులతో వ్యవసాయంలో పలు పంటల్లో పెట్టుబడి ఆదాయ వ్యయ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాసంగిలో వేసే పంటలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్చన, వ్యవసాయవిస్తరణా ధికారి వి.రామకృష్ణ, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తరహాలో ఒక హెరిటేజ్ సిటీగా రెండవ రాజధాని నగరంగా అభివృద్ధి చేస్తామనే హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణరి శేషు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ నగర అభివద్ధికి ప్రతి బడ్జెట్‌లో రూ.300 కోట్ల కేటాయిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు అలాగే గత పది సంవత్సరాలలో వరంగల్ ఆశించిన స్థాయిలో అభివద్ధి చెందలేదు కాబట్టి నగర అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పాటు ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మామునూరు ఏయిర్ పోర్ట్ భూసేకరణకు నిధులు విడుదల చేయటానికి జీవో ఇచ్చినందుకు తజ్ఞతలు తెలియజేసినారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదం, నగరంలో పేదలకు పదివేల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, స్మార్ట్ సిటీ పనులను వేగంగా పూర్తి చేయటం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయటం, కాజీపేట రైల్వే డివిజన్, శిల్పారామం, కాకతీయమ్యూజియం ఏర్పాటు, సైనిక్ స్కూల్, భద్రకాళి కారిడార్, రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు తోపాటు ఐటీ, ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధాని తరహాలో అభివద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మోసం చేసే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు పండించిన పత్తిని పత్తి వ్యాపారులు అక్రమ కాంటాలు పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసగిస్తున్న వ్యాపారులపై మార్కెట్ అధికారులు చర్యలు తీసుకోవాలని బిఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పత్తి కొనుగోలు వ్యాపారులు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని రైతులను మభ్యపెట్టి తూకంలో మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ తూకంలో మోసం చేస్తూ రైతులను దోచుకు తింటున్నారని ఆరోపించారు. ఈ విషయాలను మార్కెట్ కమిటీ అధికారుల దష్టికి తీసుకెళ్లి పత్తి కొనుగోలు వ్యాపారులపై చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని సుమన్ కోరారు.

బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బడుగు, బలహీన వర్గాల హక్కుల కొరకు పోరాడాలని సిపిఐ నాయకులు నేదునూరి రాజమౌళి అన్నారు. సోమవారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి ఆధ్వర్యంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ బడుగు, బలహీన, బహుజన,వర్గాలకు న్యాయం జరగాలంటే సిపిఐ పార్టీలో చేరాలన్నారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26కు శతాబ్ద ఉత్సవాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో శ్రామిక ప్రజల, దళిత బహుజనుల, బడుగుబలహీన వర్గాల హక్కుల కొరకు పోరాడాలని అన్నారు. సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని సమాజంలో కుల వివక్షత , ఆర్థిక ,సాంఘిక అసమానతలు తొలగిపోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్విరామ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్యాంసుందర్, మర్రి శ్రీనివాస్,ఎర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్రంలో నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గుడుస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ జిల్లాలో నేడు సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన ఇందిరా గాంధీ మహిళా శక్తి సభను కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని నిర్మింసాతం అని ఎన్నికల హామీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా మామునూర్ ఎయిర్ పోర్ట్ కై భూ సేకరణ కై రూ.205 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేశారని ,అలాగే వరంగల్ మెగా టెక్స్టైల్ ఇండస్ట్రీలో భూములు కోల్పోయిన రైతులకు 863 డబుల్ బెడ్ రూం ఇండు మంజూరు చేశారని పేర్కొన్నారు . వరంగల్ మున్సిపల్ కు అభివృద్ధి కోరకు వందల కోట్లు మంజూరు చేసి వరంగల్ నగరం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి సభకు కాంగ్రెస్ మాజీ ఎంపీపీ లు , మాజీ జెడ్పీటీసీలు ,సీనియర్ నాయకులు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు, మాజీ వార్డు సభ్యులకు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు , బూత్ స్థాయి ఎన్రోలర్స్, బూత్ సమన్వయ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళా కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని రమేష్ కోరారు.

నేటి ఇందిర మహిళ శక్తి బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

నేడు వరంగల్ లో జరుగబోయే, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్‌కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రజా పాలన-విజయోత్సవ సభ,ఇందిర మహిళా శక్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.సభను విజయవంతం చేయుటకు హసన్ పర్తి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని మహేందర్ రెడ్డి కోరారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి : పాస్ అధ్యక్షుడు సంగాని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కులగణన సామాజిక న్యాయం అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కేయూ జర్నలిజంవిభాగంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజ విభాగం సెమినార్ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు 'కులగణన సామాజిక న్యాయం' అనే అంశం పై ఏర్పాటు చేసిన రాష్ట్ర సదస్సులో వివిధ కులాలకు సంబంధించినటువంటి వ్యక్తులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వరరావు, విశిష్ట అతిధులు గా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గౌరవఅతిథులుగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సామాజిక ఉద్యమకారులు, ఇష్లా,ఆచార్యలు డాక్టర్ కే.రాజారామ్ పాల్గొంటారన్నారు.

ఈ సమావేశంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, జిల్లా నాయకులు డి.శ్రీకాంత్ యాదవ్, పి.వెంకటేశ్వర్లు, మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్‌తో పాటు తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి' బహిరంగ సభను జయప్రదం చేయాలి

- పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-సుబేదారి

'ఇందిరా మహిళాశక్తి' బహిరంగసభను విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మంత్రులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలసి ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి మేళా స్టాల్స్‌ను పరిశీలించి పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి హనుమకొండ పర్యటన నేపథ్యంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రజా ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. విజయోత్సవ సభ ఏర్పాట్ల విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, పుల్ల పద్మ, కుచన రవళి తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్‌రాజు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారానికి నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని టీఎస్ యూటీఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షులు సిహెచ్.రవీందర్‌రాజు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతోపాటు దామర, జీలుగుల, దండేపల్లి, సూరా రం, వల్లభాపూర్, గోపాలపూర్ ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదున్నరేళ్లుగా శాసనమండలి సభ్యులుగా, శాసనమండలిలో ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలు, విద్యారంగ సమస్యలు ప్రస్తావించి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ,పదోన్నతులు ఉపాధ్యాయులకు 30శాతం పీఆర్‌సీ ఫిట్‌మెంట్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పాఠశాలలో సర్వీస్ పర్సన్ నియామకం, కేజీబీవీ సిబ్బంది బదిలీలు తదితర సమస్యల పరిష్కారానికి నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. ఇంకా ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డిఏల పరిష్కారానికి పిఆర్సి సమస్య పరిష్కారానికి, ఉపాధ్యాయులకు డైట్‌లెక్చరర్లు, ఎంఈఓలు, డిప్యూటీ డీఈవోలు పదోన్నతుల కోసం పరిష్కారానికి సాధన కోసం కషి చేస్తారని అన్నారు. ఉపాధ్యాయులంతా నర్సిరెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, ఉపాధ్యక్షులు అజ్మీరా రాజారాం, జిల్లా కార్యదర్శి మెరుగు ప్రసన్న, బాధ్యులు సమతా పాల్గొన్నారు.

పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు ఏడాదిలోనే పూర్తిచేశాం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదేళ్ల అసమర్థ బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో తొలిఏడాదిలో పూర్తి చేశామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,రాజేశ్వరరావు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించడం బీఆర్ఎస్ నాయకులకు వెన్నతోపెట్టి విద్య అని 1000 పై చిలుకు స్కాంలు చేసి, గాలిలో బాణాలు వేయడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోకి గత 10ఏళ్లలో చేయాలని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే స్థానిక నేతలుగా హర్షించాల్సింది పోయి విమర్శిస్తుంటే ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. భద్రకాళి మాఢవీధులకు నిధులు కావాలని కోరితే జిఓ విడుదల చేసింది.

బీఆర్ఎస్ హయాంలో రూ.7 లక్షల కోట్ల పై చిలుకు అప్పులు చేసి ఆగం చేసిపోతే అన్ని సర్దుకుంటూ నిధులు కేటాయించుకుంటున్నాం. ముఖ్యమంత్రి పర్యటన పట్ల ఏవేవో మాట్లాడిపోవాలని సువార్ట్ పురం బ్యాచ్ మొత్తం దిగిందని దుయ్యబట్టారు. నాడు తెలంగాణ ఉద్యమంలో లేని ముఖాలు నేడు కాళోజీ నారాయణరావు గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని విమర్శించారు. 90శాతం కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తిచేసిన అని చెప్పుకునే మీరుఎందుకు ప్రారంభించలేదని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. మీ హయాంలో భూమి కేటాయించి రూ.25 కోట్ల నిధులు కేటాయించి అందులోనుంచి రూ.15 కోట్లు జేబు లో వేసుకొని గమ్మున ఉన్న మీరు గొప్పనా ? రూ.75 కోట్ల పై చిలుకు నిధులను కేటాయించి దగ్గర ఉండి పనులను జరిపించుకున్న మేము గొప్పనా ? మీడియా ముఖంగా చర్చకు సిద్ధమా ? మీ కమీషన్‌ల కోసం కక్కుర్తి బుద్ధితో కాళోజీ కళా క్షేత్రం ఆగం చేస్తే నిధులు తెచ్చుకుని స్వర్ణంగా సుందరంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభిస్తుంటే మీరు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. 2017 లో కడతామని గొప్పలు చెప్పిన మీరు,ప్రతియేటా వరంగల్ మున్సిపల్‌కి రూ.300 కోట్ల నిధులు కేటాయిస్తానని దొంగ మాటలు చెప్పిన మీరు ఇన్ని రోజులు ఎక్కడ పోయారు. రూ.32 కోట్లతో నూతన మున్సిపల్ భవన నిర్మాణం కోసం, మామునూరు విమానాశ్రయం కోసం రూ.205 కోట్లతో భూ సేకరణ చేపట్టి జీఓలు విడుదల చేసిన ఘనత మా ప్రభుత్వానిదన్నారు. బిడ్డా మీరు మీడియా సమావేశాలు పెట్టినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలుకావు ప్రజలు మిమ్మల్ని నమ్మరని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిలాల్లో కంటే ఉమ్మడి వరంగల్ జిల్లాకు అత్యధిక నిధులను కేటాయించిన ఘనత మా ప్రభుత్వంది. అనంతరం డీసీసీ భవన్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, సంబరాలు నిర్వహించుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, దొమ్మటి సాంబయ్య, పుల్ల పద్మ, కుచన రవి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, వీరమల్ల రంజిత్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, కట్ల రఘుపాల్ రెడ్డి, రహీమున్నీసా బేగం, సర్దార్‌హరిసింగ్,ఆజాద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తే, నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, జోగంపల్లి గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను ముఖ్య నాయకులతో కలిసి సోమవారం బుచ్చిరెడ్డి సందర్శించి పరిశీలించారు. వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సేవా దక్పథంతో పారదర్శకంగా పనిచేయాలని అన్నారు. ఎక్కువ తూకం వేసిన, తాలు, తేమ పేరుతో అవకతవకలకు పాల్పడితే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకుడు దుబాసి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఏం సాధించారని విజయోత్సవ సంబరాలు : మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు యత్నిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. సోమవారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణా రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, శంకర్ నాయక్, నరేందర్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలసి దయాకర్ రావు మాట్లాడుతూ ఏం సాధించారని విజ యోత్సవ సంబరాలు జరుపుకుంటు న్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తి కావచ్చిన కాళోజీ కళా క్షేత్రంను కాంగ్రెస్ ఖాతాలో వేసేందుకు నాటకాలు ఆడుతున్నా రని దుయ్యబట్టారు. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టిన వారు కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభించడం కాళోజీ ఆత్మ ఘోషిస్తుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో కాళోజీ కళా క్షేత్రం నిర్మాణం చేపట్టారని కొత్తవి చేసేచేవలేక పూర్తి కావచ్చిన వాటిని వారి ఖాతాలో వేసేందుకు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. 95 శాతం కాళోజీ కళాక్షేత్రం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని కాళోజీ కళా క్షేత్రం నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 75 కోట్లు ఖర్చు చేసిందని, కాళోజీ పేరిట హనుమకొండలో హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ అధికారిక బాషా దినోత్సవంగా, కాళోజీ జయంతిని, వర్ధంతులను అధికారికంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న సందర్భంలో విజయోత్సలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎందుకోసం వరంగల్ సభ ? అసలు ఎందుకు ఈ విజయోత్సవాలు? సంవత్సరకాలంలో ఈ సంబరాలు ఎందుకని ప్రశ్నించారు. సంవత్సరం గడవకముందే 600 మందికి పైగా రైతులు చనిపోయినందుకు విజయోత్సవాలు జరుపుతారా ఆస్పత్రిలో మందులు లేక వేలాదిమంది ఇబ్బంది పడుతున్నందుకు విజయోత్సవాలు జరుపుతారారైతుబంధు రాక, రైతురుణమాఫీకాక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పులి రజినీకాంత్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాలో గోల్డ్ మెడల్ సాధించిన శంకరయ్య

వృత్తి పోలీస్.. ప్రవృత్తి యోగ మాస్టర్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకకు చెందిన తడక శంకరయ్య యోగాలో గోల్డ్ మెడల్ సాధించారు. శంకరయ్య చిన్నప్పటి నుండి కరాటే, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలపై మక్కువగా ఉండేవాడు. నిరుపేద రైతు కుటుంబానికి చెందినప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించి పదిమందికి సేవ చేయాలనే లక్ష్యంతో తనకిష్టమైన యోగ నేర్చుకుని యోగా మాస్టర్ గా ఎదిగారు. హైదరాబాదులోని అనురాగ్ యూనివర్సిటీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నేషనల్ యోగాసన చాంపియన్షిప్-2024లో ఇండియన్‌యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ యోగధికులకు పతకాలు, ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్‌గా తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్, 41-50 వయసు విభాగంలో శంకరయ్య బంగారు పతకం కైవసం చేసుకున్నారు.గత నెలలో జరిగిన తెలంగాణ యోగ స్టేట్ చాంపియన్షిప్ లో మొదటి బహుమతి బంగారు పతకం అందుకున్నారు. పంజాబ్, నాగపూర్ నేషనల్ పోలీస్ స్పోర్ట్స్‌పాల్గొన్నారు. పలువురికి యోగ గురువుగా శంకరయ్య సేవలందిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకొని వస్తుండడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు శంకరయ్యను అభినందించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ ఆధ్వర్యం లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సావలలోలి భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ట్స్‌సైన్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య హాజరై మాట్లాడుతూ గ్రంథాలయం ఒక దేవాలయమని పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాదించుకుని ఉన్నత శిఖరాలను అధోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థకార్యదర్శి కే.శశిజాదేవి గ్రేడ్-2 లైబ్రరియన్ మలుసూర్ , గ్రేడ్-3 లైబ్రరియన్ పురుషోత్తంరాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, టైపిస్ట్ కుమార్ స్వామి, కొండయ్య గ్రంథాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రినగరిలో నేడు ట్రాఫిక్ మళ్లింపు : వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రోజు వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో ట్రాఫిక్ మళ్లింపుతో పాటు ట్రాఫిక్ అంక్షలు అమలు చేయబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం, హుజురాబాద్, ములుగు ఆపై ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు కింది తెలిపిన విధంగా ఆయా ఆయా మార్గాల్లో ప్రయాణించాల్సి వుంటుందని సీపీ వాహనదారులకు సూచించారు. హుజురాబాద్ వైపు నుండి హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు చింతగట్టు ఓఆర్ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్‌కు వెళ్లవలసివుంటుంది. కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మంకు పోవాల్సి వుంటుంది. పరకాల, ములుగు మార్గాల నుండి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు ఓఆర్ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మం కు వెళ్లవలసి ఉంటుంది. వర్ధన్నపేట ఆపై మార్గాల నుండి హైదరాబాద్, కరీంనగర్, ములుగు, పర్కాల, భూపాలపల్లి వెళ్ళే వాహనాలు పున్నేలు క్రాస్ నుండి డైవర్షన్ తీసుకోని ఐనవోలు, కరుణాపురం ఓఆర్ఆర్ మీదుగా పోవాల్సి వుంటుంది.పైన సూచించిన మార్గాల మీదుగా వారి, వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వుంటుంది.

సభకు వచ్చే వాహనాలు నిలుపుస్థలం ...

హనుమకొండ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు వచ్చే వాహనాలు కింద తెలిపిన మార్గాల మీదుగా రావాల్సి వుంటుంది. హుజురాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు చింతగట్టు వద్ద ఓఆర్ఆర్‌పై నుండి ఉనికిచర్ల క్రాస్‌రోడ్, వడ్డేపల్లి చర్చి, రిజిస్ట్రేషన్ ఆఫీస్ తెలంగాణ జంక్షన్, వడ్డేపల్లి రోడ్ నుండి సర్క్యూట్ గెస్ట్‌హౌస్ వద్ద ప్రజలను దింపి ఖాళీ వాహనాలను ఓల్డ్ బస్‌డిపో వద్ద పార్కింగ్ చేయాల్సి వుంటుంది.

హనుమకొండ, ములుగు, భూపాలపల్లి నుండి వచ్చే వాహనాలు పెద్దమ్మగడ్డ డైవర్షన్ నుండి కేయూసి జంక్షన్, 100 ఫీట్ల రోడ్ మీదుగా గోపాలపూర్ జంక్షన్, తిరుమల జంక్షన్, ఎక్సైజ్ కాలనీ ఐలాండ్ వద్ద ప్రజలను దించి ఖాళీ వాహనాలను ఎక్సైజ్ కాలనీ-1 లో పార్కింగ్ చేయాల్సి వుంటుంది.

నర్సంపేట వైపు నుండి వచ్చే వాహనాలు చింతల్ బ్రిడ్జ్ ఆర్టీఏ హంటర్ రోడ్ మీదుగా నీలిమాజంక్షన్,తెలంగాణ జంక్షన్ వద్ద దింపి తమ వాహనాలను సూచించిన ప్రదేశంలో పార్కింగ్ చేయాలి.

మామునూరు నుండి వచ్చే వాహ నాలు ఆర్టీఏ జంక్షన్, ఉర్సుగుట్ట సి ఎస్ ఆర్ గార్డెన్స్ మీదుగా హంటర్ రోడ్ నీలిమా జంక్షన్,తెలంగాణ జంక్షన్ వద్ద దించి ఖాళీ విష్ణుప్రియ గార్డెన్స్‌లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది.

స్టేషన్‌ఘన్‌పూర్ ఆపై మార్గాల నుండి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా ఉనికిచర్ల క్రాస్ రోడ్, వడ్డేపల్లి చర్చి, ప్రశాంతినగర్ పార్క్, తెలంగాణ జంక్షన్ మీదుగా ఏ టు జెడ్ వద్ద దింపి తెలంగాణ జంక్షన్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఈ ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మీటింగ్ ముగిసే వరకు కొనసాగించబడతాయి. నేడు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మళ్ళింపు, ఆంక్షలు ఉన్నందున వాహనదారులు అవసరం వుంటే తప్ప తమ వాహనాలను రోడ్ పైకి తీసుకరావద్దని, మరీ ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

నేడు ట్రైసిటీస్ లోకి ఎటువంటి భారీ వాహనాలను (రెడిమిక్స్ వాహనాలు, డీసీఎం లారీలను అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

ఏఐ హెల్త్ కేర్ అప్లికేషన్‌పై సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్‌లోని మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ అప్లికేషన్స్‌అనే అంశంపై ఒక వారం రెసిడెన్షియల్ షార్ట్-టర్మ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో, ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించడంలో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన, ఆవిష్కరణ ప్రాముఖ్యతను పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ , ఆర్థోపెడిక్స్ హెడ్ ప్రొఫెసర్ కె. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య సంరక్షణలో, ముఖ్యంగా గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలలో అంతరాలను తగ్గించడానికి కత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రాముఖ్యతను వివరించారు.

ఐఐటీ హైదరాబాద్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్, మాజీ డీన్ ఆఫ్ పబ్లిక్ అండ్ కార్పొరేట్ రిలేషన్స్ ప్రొఫెసర్ సి.కష్ణమోహన్ హాజరై మాట్లాడుతూ మెడికల్ ఇమేజింగ్‌లో ఆరోగ్య సంరక్షణ అనుసరణలో కత్రిమ మేధస్సు పరిష్కారాలను అమలు చేయడంలో సవాళ్లు, అవకాశాలను హైలైట్ చేశారు.

కబడ్డీ టోర్నమెంట్‌లో కేటీపీపీ జట్టుకు బహుమతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జట్టుకు కబడ్డీ టోర్నమెంట్ లో మూడవ బహుమతి సాధించింది. ఈ నెల 7,8,9 తేదీల్లో పాల్వంచ లోని కెటిపిఎస్‌లో జరిగిన ఇంటర్ ప్రాజెక్ట్ కబడ్డీ టోర్నమెంట్‌లో కెటిపిపి జట్టుకు మూడవ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా కేటీపీపీ కబడ్డీ జట్టు కెప్టెన్ లింగంపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కెటిపిపి చీఫ్ ఇంజనీర్ ఛిట్టాప్రగడ ప్రకాష్‌కు కెటిపిఎస్ లో సాధించిన బహుమతిని సోమవారం అందించారు. ప్రతిభ కనబరిచిన కెటిపిపి ప్రాజెక్ట్ జుట్టు సభ్యులందరిని చీఫ్ ఇంజనీర్ అభినందించారు. అలాగే ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ రైడర్ గా పొనగంటి ప్రవీణ్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కెటిపిపి స్పోర్ట్స్ కౌన్సిల్ వారు డీఈ రాజనర్సు, ఏడీఈ సుమన్ కబడ్డీ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి కుల గణన సర్వే



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అన్ని గ్రామాలలో కుల గణన సర్వే వేగంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో కుల గణన ఒకటి. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి. రాజకీయ, కుల స్థితిగతుల వివరా లు నమోదు చేస్తున్నారు. కాగా సమగ్ర సర్వేలో భాగంగా ప్రజలు పూర్తి వివరాలు చెప్పేందుకు భ యపడుతున్నారు. పథకాల లబ్ది వివరాలు చెప్పేందుకు జంకుతున్నారు. కొందరు ఆధార్ కార్డు వల్ల ఏమైనా జరుగుతుందోనని భయంతో సర్వే మాకొద్దు అని ఎన్యుమరేటర్లను తిరిగి పంపించేస్తున్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం అవగాహన కల్పిస్తూ ఎన్యుమరేటర్లు ప్రజలకు సర్వే గురించి పూర్తిగా తెలియపరుస్తున్నారు. కాగా దేశంలో కులగనణ సర్వే ఆదర్శంగా నిలు స్తుందని ఎన్యుమరేటర్లు చెప్తున్నారు.

గాంధీనగర్‌లో రియాల్టర్ల హల్‌చల్

- రెవెన్యూ అధికారులు పాతిన ప్రభుత్వ భూమి బోర్డును పీకేసిన వైనం
- గుంటకు రూ.6లక్షల చొప్పన అమ్మిన రియాల్టర్లు
- కొనుగోలు చేసిన ఆర్మీ ఉద్యోగి ?

నవతెలంగాణ-గణపురం

గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో రియాల్టర్లు గుండాయిజం చేస్తున్నారు. బరితెగించి రెవెన్యూ అధికారులు పాతిన ప్రభుత్వ భూమి అనే సూచిక బోర్డును పీకేశారు. రెవెన్యూ అధికారులు స్వయంగా తహసిల్దార్ ఇద్దరు ఆర్ఐలు తదితర సిబ్బంది వచ్చి ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేయగా రాత్రికి రాత్రే పీకేశారంటే వారు ఎంత గుండాయిజం చేస్తున్నారో అర్థమవుతుంది. గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోని 205 సర్వేనెంబర్ లో దాదాపు ఎకరం భూమిని కొందరు కబ్జా చేశారు. దీంతో పలు పత్రికల్లో వార్తలు రాగా రెవెన్యూ అధికారులు స్పందించారు. వెంటనే అక్కడికి వెళ్లి ప్రభుత్వ భూమి అనే సూచిక బోర్డును స్వయంగా తహసిల్దార్ సత్యనారాయణ స్వామి అక్కడ ఉండి సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే కొందరు రియాల్టర్లు ప్రభుత్వ భూమి సూచిక బోర్డును పీకేశారు. ఈ ప్రభుత్వ భూమిని రియాల్టర్లు గుంటకు ఆరు లక్షల రూపాయల చొప్పున ఒక ఆర్మీ ఉద్యోగికి అంటగట్టినట్లు సమాచారం. ఈ ప్రభుత్వ భూమి ఇద్దరి మధ్య గొడవ జరుగుతుండగా కొందరు పెద్దమనుషుల అవతారం ఎత్తి



ఇద్దరి మధ్య సెటిల్మెంట్ చేశారు. సెటిల్మెంట్లు చేసినందుకు వారి వద్ద 10 గుంటల భూమిని తీసుకున్నారు. ఆ భూమిని ఆర్మీ ఉద్యోగికి 6 లక్షల రూపాయల చొప్పున అమ్మినట్లు సమాచారం. కాగా ఈ పెద్ద మనుషులు గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని అమ్మిన కొన్న చట్టారీత్యా నేరమైనప్పటికీ ఈ పెద్ద మనుషుల ఆగడాలు ఆగడం లేదు. ప్రభుత్వ భూమి సూచిక బోర్డునే పీకేసారంటే వీరి గుండాయిజం ఎలా ఉందో అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మైలారం గాంధీనగర్ గ్రామాల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రూల్ ప్రకారం ప్రభుత్వ భూమి ఒక్కొక్కరికి ఐదు గుంటల కంటే ఎక్కువ ఉండకూడదు కానీ ఎకరాలకు ఎకరాలు స్వాధీనం చేసుకొని దొంగ పట్టాలు స ష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. గుంటకు 20 లక్షల రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. దీనిని గుట్టు చప్పుడు కాకుండా దొంగ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. గాంధీనగర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి మొత్తం సర్వే చేసి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు



నవతెలంగాణ- ములుగు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరి ష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు అధి కారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. ప్రజా వాణి, ప్రజాదర్బార్ దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శా ఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. రెవిన్యూశాఖ-13, పెన్షన్లు-2, ఇందిరమ్మ ఇళ్ల-1, ఉద్యోగ ఉపాధి కొరకు-1, ఇతర శాఖలకు సంబంధించినవి-9 మొత్తం 26 దరఖాస్తులను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ ఎన్ గోపాల్‌రావు, డిసిఓ సర్దార్‌సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, విద్యుత్‌శాఖ ఇన్‌చార్జి డీఈ సదానందం, డీఏఓ తేజోవతి, ఇన్‌చార్జి డీడబ్లుఓ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంను ఎస్ఐ పరిశీలన



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ వరి కోతలు నడుస్తున్నాయని, కోతలు పూర్తయ్యాక వడ్లను ధాన్యం కొనుగోలు సెంటర్‌లోనే అమ్మాలని అన్నారు. దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని అన్నారు. మండలంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెతితే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు పి వెంకన్న



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అబివృద్ధికై ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని లక్నవరం సరస్సులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలు సరస్సులో వదలడం జరిగింది. ఈ సందర్భంగా పులు గుజ్జు వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మత్స్య కారులు అబివృద్ధికి ఈ పథకం పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికా రులు రమేష్, సిబ్బంది క్రిష్ణ, మౌనిక, నిహారిక, సొసైటీ డైరెక్టర్స్ యాటరఘయం వెంకన్న, కె రఘు, కె రమేష్, బి ఐలయ్య, పి కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (మేడారం ఇంగ్లీష్ మీడియం) విద్యార్థినిలు, మహబూబాబాద్ లో మానుకోట గిరిజన భవన్‌లో కరాటే అకాడమీ వారు నిర్వహించిన కరాటే క్రీడల్లో, చందా నాగచైతన్య, దోబే రజిత, వివిద్య, తానుశ్రీ, పి ప్రవళిక, వి త్రివేణి, విద్యార్థినిలు "కుమితే"విభాగంలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించారు. "కటా" విభాగంలో పి నిహారిక ఎన్ రోసిలిన్, సోనాలి, సాద్విక, సిరివంచన శ్వేత లహరిక సిహెచ్ పల్లవి స్పందన బయ్యక్కపేట గ్రామానికి చెందిన మడగాని అఖిల్, సుశాంత్ భాగంలో రజిత పతకాలు సాధించారు. వీరిని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సన్మానించి ప్రశంస పత్రాలు చేశారు. సోమవారం ఇట్టి విద్యార్థులను ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం సన్మానించి అభినందించారు. జాతీయస్థాయి కరాటే పోటీలో వారు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సూర్య చోటు ఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్, డైరెక్టర్, రాష్ట్ర పోలీస్ కరాటే కోచ్ పాయం సురేష్, మేడారం ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయ బ ందం, కరాటే మాస్టర్ (కోచ్) చందా హనుమంతరావు, గొంది లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మం డల కేంద్రం లో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరగబోయే ఇందిరా గాంధీ మహిళా శక్తి ప్రజా పాలన విజయోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, క్యాబినెట్ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,చైర్మన్లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల,గ్రామ మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సో మవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అ ధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజా వాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరు గుతుందని అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరి ష్కారానికి అన్నిశాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నేడు జిల్లా నలుమూలల నుండి 52మంది ప్రజావాణిలో తమ సమస్యలను పరి ష్కరించాలని దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వెళ్లేందుకు ఏర్పాటు చేయాలి

నేడు వరంగల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభకు జిల్లా నుండి మహిళలు వరంగల్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్, ఆర్టీసీ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ వెళ్లే సభ్యుల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు.ప్రతి బస్సుకు పర్యవేక్షణకు లైజన్ అధికారి, పోలీస్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అల్పాహార, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ సభా స్థలికి చేరుకోవాల్సి ఉన్నందున ఉదయం 10 గంటలకు జిల్లా నుండి బస్సులు బయలుదేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి బస్సుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. వెళ్తున్న సభ్యులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలన్నారు. బస్సులో ఎంతమంది వెళ్తున్నారో పకడ్బందీ జాబితా ఉండాలని, తిరిగి క్షేమంగా గమ్యం చేరే వరకు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డిఆర్డీఓ సమన్వయం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ అవినాష్, ఆర్టీసీ డీఎం హిందూ, ఎంపిడిఓలు తదితరులు. పాల్గొన్నారు.

పునరావృతం కాకుండా పనిచేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 15 పిర్యాదులు స్వీకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చట్టప రిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావ తం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని అన్నారు. ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం నిర్వహించిన రెండో రోజు గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో బందోబస్తు లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. సోమ వారం మండలంలోని కొయ్యు ర్, వళ్లెంకుంట, ఎడ్లపల్లి, రుద్రా రం, చిగురుపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో విక్రయించాలని సూచించారు. గ్రేడ్-ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2,320 ఇస్తుం దని, సాధారణ రకానికి రూ.2,300 ఇస్తున్నట్లు తెలి పారు. క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇ స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య,మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారును నమ్మి మోసపోవద్దని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల, నవాబుపేట, దూదేపల్లి, కాల్వపల్లి, గిద్ద ముత్తారం, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తేమశాతం లేకుండా చూసుకొని కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి , జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, మూల శంకర్‌గౌడ్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జి తిరుపతి, ఎండి రాజమహమ్మద్, బుర్ర మల్లేష్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్య





దర్శి కనక శేఖర్, మార్కెట్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

గణపురం : రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం బుద్దారం, గణపురం, గాంధీనగర్, మైలారం, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించి మద్దతు ధర, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు తరలిరావాలి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన హనుమకొండ ప్రజా పాలన భారీ బహిరంగ సభకు గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ఏర్పాటు చేసి వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నేటి సభను విజయవంతం చేయడం కోసం ప్రతి కార్యకర్త, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు' దిగ్విజయంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నవంబర్ 19వ తేది నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు జరుగనున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రతి రోజు మూడు ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలు నిర్వహించేలా షెడ్యూల్ తయారు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధి భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కా



ర్యక్రమాలపై ఒక్కొక్క కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా ప్రజాపాలన కళాజాత నిర్వహించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు నేరుగా సేవల అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమర్థవంతమైన ప్రణా



ళికలు రూపొందించాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు ప్రజల నడుమ మరింత పారదర్శకతతో, సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సహకారం ఎంతో కీలకమని, అందరూ భాగస్వామ్యం కావాలని, ప్రజాసేవలపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఆర్వో శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే...

- యువతను పార్టీలోకి ఆహ్వానించాలి
- ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి
- బూర్జువా పార్టీ విధానాలను ప్రతిఘటించాలి
- పోలవరం పేరుతో భద్రాచలం నియోజకవర్గం ఛిద్రం చేశారు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్







నవతెలంగాణ-వెంకటాపురం

పేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. సోమవారం సీతారాం ఏచూరి ప్రాంగణంలో పార్టీ 9వ మండల మహాసభ వంకారాములు, వీరవేని అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బండారు రవికుమార్ హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని విమర్శించారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశానికి రూ. 1,10,000 కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఆకలి, దారిద్ర్యం, పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రజల ఆగ్రహం నిరసనలు బయటికి రావడానికి ఇంకా ఎంతో సమయం పట్టదని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజావ్యతిరేక విధానాల మూలంగా ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాపోరా టానికి వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు, బూర్జువా పార్టీలను నిలదీసేలా రోడ్లమీదకు వచ్చే ప్రజ ప్రజలకు ఎర్రజెండా నాయకత్వం వహించాలన్నారు. అడవుల నుంచి ఆదివాసులను దూరం చేయడానికి భద్రాచలం నియోజకవర్గంను ఛిద్రం చేశారని అన్నారు. పోలవరం పేరుతో వీఆర్‌పురం, చింతూరు, కూనవరం, భద్రాచలంలోని కొన్ని పంచాయతీలు ఆంధ్రాలో కలిపాంన్నారు. ఉద్యమాల ఉధృతం కోసం పార్టీలోకి యువకులను ఆహ్వానించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు సుందరం నరసింహారావు ఆవిష్కరించారు. అమరులైన సున్నం రాజయ్య, గుర్రం వెంకటేశ్వర రావు, సారయ్య, చిట్టెం గురు మల్లయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు బాటలు నడిపించి పూర్వవైభవాన్ని తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీ నాయకులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావన్నారు. కూలీ రేటు, తునికాకు బోనస్, రైతు సమస్యలపై తలుపులు చేసింది కమ్యూనిస్టులే అని గుర్తు చేశారు. ఈ మహాసభలో ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మల్లారెడ్డి, రఘుపతి, గ్యానం వాసు, కుమ్మరి శీను పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడేది సీపీఐ(ఎం) : మచ్చ వెంకటేశ్వర్లు

సమస్యల పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు అన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. గతంలో ఎంపీటీసీలు, సర్పంచులను గెలుపొందామని గుర్తు చేశారు.

సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం వాసు



మండల కేంద్రంలో జరిగిన 9వ మండల మహాసభలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శితో పాటు 23 మంది మండల కమిటీ సభ్యులు, ఇద్దరు ఆహ్వానితులను ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
4
జనగామ
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-నర్మెట్ట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహక రించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్యూమరేటర్స్ చేస్తున్న ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక,సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, పలు వివరాల సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు వాస్తవ వివరాలతో సమాచారాన్ని అందించాలని సూచించారు. గ్రామంలో సర్వేలో కుటుంబ వివరాల సర్వేఫారం నింపే విధానంలోను ఏ వృత్తి చేస్తే ఆ పేరు రాయాలని ఎన్యుమరేటర్లకు క్లుప్తంగా సూచించారు. ఎన్యూమరెటర్లు సర్వేను సకాలంలో పూర్తిచేసి ప్రజల అపోహలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ రామానుచారి, ఎంపీడీవో అరవింద్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, వీవోఏలు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల కు బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో కలెక్టరేట్ ఏవో మన్సూరికి వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళితపిల్లలు 19వేల మంది గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం.25 వేలమంది చదువుకుంటున్నారన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా రూ. 175 కోట్లు చెల్లించడం లేదన్నారు. దీంతో దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమె స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయిపడ్డ రూ.175 కోట్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షణ ఆందోళనలను ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకలు సుమ, ఆర్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ రాస్తారోకో

నవతెలంగాణ-పాలకుర్తి



కొడంగల్ నియోజకవర్గ గిరిజన రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ జీసిసి చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్‌లు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ పేరుతో కాంగ్రెస్ పేద గిరిజనుల భూములను గుంజుకునేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. భూములు ఇవ్వమని తేల్చిచెప్పిన పేద గిరిజనులపై అక్రమంగా కేసులుపెట్టి జైల్లో పెట్టడాన్ని ఖండించారు. లగచర్ల గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుపుల బాలునాయక్, గుగులోతు పార్వతి, రాజేష్‌నాయక్, కొడకండ్ల మాజీ ఎంపీపీ జ్యోతి, ధారావత్ యాకూబ్ నాయక్, బానోతుమహేందర్‌నాయక్, మాచర్ల ఎల్లయ్య, బానోతు రమేష్‌నాయక్, లకావత్ నాగరాజు, లాకావత్ వెంకట్, దొంతమల్ల గణేష్, పోషాల వెంకన్నలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్

నవతెలంగాణ-పాలకుర్తి

సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల గౌడ భవన్లో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరిస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. వర్గీకరణ కోసం కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ , ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, నాయకులు జలగం నరేష్, దండు రామచంద్రం, గంపల నాగరాజు, అశోక్, గాదేపాక మహేందర్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



నేడు సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతానికి మండలం నుండి మహిళా సదస్సు కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని కాంగ్రెస్ మండల అధ్య క్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు కార్యకర్తలు కు పిలుపు ఇచ్చారు. సోమవారం మండలంలోని నెల్లుట్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కేంద్రంలో కాళోజి కళా క్షేత్రం ప్రారంభోత్సవం అనంతరం ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో జరిగే భారీ బహిరంగ సభకు మన మండలం నుండి 2వేల మంది తరలి వెళ్లనున్నామన్నారు. ఈ సమావేశం లో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, మాజీ సర్పంచ్ దూసరి గణపతి, జీడికల్ ఆలయ చైర్మన్ ఏలే మూర్తి, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్, గాడిపెళ్లి శ్రీనివాస్, మోటి వీరస్వామి, బత్తిని అశోక, జనగాం ఉపేందర్, బుసిగంపల ఆంజనేయులు, చిటకూరు సంపత్ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి



పదవ జోనల్ మీట్ క్రీడల్లో పాలకుర్తి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలు ప్రతిభను కనబరిచారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 14 వరకు సూర్యాపేట జిల్లా నడిగూడెం లో జరిగిన పదవ జోనల్ మెట్ క్రీడల్లో పాఠశాలలోని విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. బహుమతి సాధించిన క్రీడాకారులను హాసిని, నాగ పూజిత, కే.సింధు, అనూహ్యలను ప్రిన్సిపాల్ తో పాటు పిఈటి స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

బాలికలకు సానిటరీ నాప్‌కీన్స్ పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు లయన్స్ క్లబ్ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో సానిటరీ నాప్కిన్స్ బాలికలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వరంలో వేలాది క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని. అదేకోవలో శివునిపల్లిక్లబ్ కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. ప్రధానోపాధ్యాయులు శారోన్ మాట్లాడుతూ మా పాఠ శాలలో లయన్స్‌క్లబ్ శివునిపల్లి ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవీలత, అయిత కష్ణమోహన్, హరిత, ఉదయశ్రీ, వాణి, సరోజ,లక్ష్మీప్రసన్న,మాల్యా చిలువేరు వెంకటేశ్వర్లు, మధుకర్, విజయలక్ష్మి, అంకేశ్వరపు హరిప్రసాద్, సీఆర్పీబాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు : డీఈవో రాము

నవతెలంగాణ-జనగామ



గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని జిల్లా విద్యాధికారి కే. రాము అన్నారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగం గా సోమవారం పుల్లయ్య కళానిలయం కార్యదర్శి మసురం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో చిత్రకళాపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో కే.రాము హాజరై ప్రారంభిం చి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన దేవాలయాలు అని చెప్పారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావచ్చని సూచించారు. మనిషిలోని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడమే కాకుండావిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి లైబ్రరీలు ఉపయోగపడతాయి అన్నారు. ఎంతో మంది మేధావులు లైబ్రరీలో చదివిన పుస్తకాల జ్ఞానముతోనే ఉన్నత స్థాయిలో నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారిని కౌన్సిలర్ భూ లక్ష్మీనాగరాజు, గ్రంథాలయ అధికారి,సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు రామచందర్‌నాయక్, కృష్ణతోపాటు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరు

- సీఎం రేవంత్‌రెడ్డి సహకారానికి కృతజ్ఞతలు
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిపనులకు రూ.400కోట్ల మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడంపట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి వరాలజల్లుకురిపిస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్దే తనలక్ష్య మన్నారు. పదేండ్లుగా గతపాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని, నమ్మి గెలిపించిన ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని, వమ్ము చేయనని, తల వంపులు తేనని తెలిపారు. ప్రధానంగా నియోజకవర్గానికి మంజూరైన దాదాపు రూ.150 కోట్లతో నిర్మించనున్న యంగ్ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజక వర్గాలకు గానూ, ఫేజ్ 1లో 28నియోజక వర్గాలు ఎంపిక చేస్తే, స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల రూ.150కోట్ల పైచిలుకు నిధులతో నిర్మించుకుంటామని, అవకాశం ఇచ్చిన సీఎంకు కతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలు అన్నింటినీ కలిపి ఒకేచోట సమీకృత సముదాయంగా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలో రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మంజూరు వచ్చిందని, 2025-26 విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్టీసీ ఆధీనంలోని 4ఎకరాల స్థలాన్ని, వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబుపేటకు వెళ్లే కాలువపనులతో పాటుగా, నష్కల్ నుండిపాలకుర్తికి వెళ్లే కాల్వపనులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు వచ్చిందన్నారు. త్వరలోనే ఘనపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అవుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిన నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో రూ.300 కోట్లతో ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్ రహదారుల పురుద్ధరణ చేసుకుంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. అనంతరం చిలుపూర్ మండలం చిన్న పెండ్యాలలో శ్రీమార్కండేయ ఆలయ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, నిర్మాణ కమిటీ అధ్యక్షులు గజ్జెల దామోదర్, కమిటీ సభ్యులు పాల్గొనగా, రూ. 10లక్షలు సహకారం అందిస్తా నని అన్నారు.

ఈ కార్యక్ర మంలో ఏఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, నాయకులు మారుజోడు రాంబాబు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్‌రావు, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, గాదె రమేష్, గన్ను నర్సింహులు, చేపూరి వినోద్, బూర్ల శంకర్, నీల గట్టయ్య, సింగపురం వెంకటయ్య, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, కొలిపాక సతీష్, బొమ్మిశెట్టి బాలరాజు, సి హెచ్.చిరంజీవి, అల్లిబిల్లి క్రిష్ణ, నీల శ్రీధర్, కనకం రమేష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -3 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ ఆయా శాఖలోని ఖాళీలను నింపేందుకు నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షలు చివరి రెండవ రోజు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో రెండవరోజు గ్రూప్-3 కేంద్రాలను కలెక్టర్ పర్యటించి ధర్మకంచలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెహ్రూపార్క్‌లోని సెయింట్ పాల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతంను అడిగి తెలుసుకున్నారు. ధర్మకంచ లోని కళాశాలలో 240 మందికి 67 గైరు హాజరు కాగా 173 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. సెయింట్‌పాల్ హైస్కూల్లో 336మందికి గాను 97మంది గైరు హాజరు కాగా 173మంది పరీక్షకు హాజరైనట్లు వివరించారు. మొత్తంగా 5,446 మందికి గాను 2366 గైరు హాజరు కాగా 3080 మంది పరీక్షకు హాజరైనట్లు తెలియజేసారు.అనంతరం వైద్యశిబిరం సందర్శించి పరిశీ లించారు. బయోమెట్రిక్ హాజరును, విద్యార్థులకు



కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంటఆర్డీఓ గోపిరామ్, హౌసింగ్ ఈఈ దామోదర్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పావని కుమారి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ మన్యంకొండ, చీఫ్ సూపరింటెండెంట్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు : అదనపు కలెక్టర్

జనగామ కలెక్టరేట్ : గ్రూప్-3 పరీక్ష (పేపర్-1,2,3) జిల్లాలో సోమవారం సజావుగా జరి



గాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించి, సీల్ వేసి అత్యంత జాగ్రత్తగా హైదరాబాదులోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి

నియంత పాలనకు ప్రజలు 2023 ఎన్నికల్లో చరమగీతం పాడడంతో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరం ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవసభ నియోజకవర్గ పర్యవేక్షకులు, రాష్ట్ర రోడ్ల అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహఅవసరాలకు ఉచిత విద్యుత్ వినియోగం, ఏకకాలంలో రైతు రుణమాఫీ, రూ.5 లక్షలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచడం, రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు కొలువుల పండుగను చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు విమర్శలకు పాల్పడ్డారని విమర్శించారు. బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలకు కాంగ్రెస్ భయపడే ప్రసక్తేలేదని, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి ఓర్వలేకనే గులాబీ పార్టీ నాయకులు గందరగోళంలో పడ్డారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న జనాకర్షణ కాంగ్రెస్ పాలనను చూసి జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ లగచర్ల ఘటనను స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటుందని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు ఇస్తామని ప్రకటించినప్పటికీ భూసేకరణకు వెళ్లిన కలెక్టర్‌తో పాటు అధికారులపై



కొంతమంది బీఆర్ఎస్ మూకలు రైతుల ముసుగులో దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. దాడులకు ఉసిగొలిపిన వ్యక్తులతో పాటు దాడులకు పాల్పడిన ఎంతటి వారికైనా శిక్ష తప్పదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై జైల్లో రైతులు నిరసన వ్యక్తం చేసినప్పటికీ మార్పురాలేదని ఎద్దేవాచేశారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. నియోజకవర్గంలో 3500ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలు చేపట్టబోతు న్నామని తెలిపారు. నేడు వరంగల్‌లో జరిగే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సభకు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాపాకసత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్‌నాయక్, నల్ల శ్రీరాములు, ఎర్రబెల్లి రాఘవరావు, రాజేష్ నాయక్, బైరు భార్గవ్, వీరమనేని యాకాంతరావు, ఆదినారాయణ, కమ్మగాని నాగన్నగౌడ్, మాజీ ఎంపీపీ గడ్డంయాకసోమయ్య, గోనే మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ కోసం పాటు పడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-జఫర్‌గడ్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని, కేటీఆర్‌కు జైలుభయం కంటే బావ హరీష్‌రావు భయం ఎక్కువ ఉందని, కేటీఆర్ జైలుకుపోక తప్పదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో సన్న వడ్లకు బోనస్ 500 రైతులకు ఇచ్చిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆవరణంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో రైతు సంబరాలు, రేవంత్ రెడ్డి చిత్రపటానికి బోనస్ పడిన రైతులతో కలిపి పాలాభిషేకం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా కడియం శ్రీహరి, టెస్కాప్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ఎలక్షన్లకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు. పదేళ్లలో కానీ అభివృద్ధి సంవత్సరంలో అవుతుందా అన్నారు. ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతులకు పంట రుణాలు మాఫీచేశాం. మిగతా రైతులకు కూడా త్వరలో పూర్తి రుణమాఫీ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి, వైస్‌చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పిఎసిఎస్ వైస్ చైర్మన్ నర్సింగం, మార్కెట్ డైరెక్టర్లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, బ్రహ్మారెడ్డి, రాజు, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ వైసీపీ కనకయ్య, ఎంపీడీవో సుమన్, తాసిల్దార్ శంకరయ్య పిఎసిఎస్ డిసిఒ ప్రవీణ్‌కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడే సీపీఐ(ఎం) మండల మహాసభ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సింగరాజుపల్లి తుమ్మగార్డెన్స్‌లో నేడు జరిగే సీపీఐ(ఎం) ఐదవ మండల మహాసభను అన్ని గ్రామాల ప్రజలు పార్టీ శ్రేణులు,అనుబంధ సంఘాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు ఎన్నికపై హర్షం

స్టేషన్‌ఘన్‌పూర్ : జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబును సోమవారం రఘునాథపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ రెడ్డి, జనగామ మార్కెట్ డైరెక్టర్ గాదె రమేష్, అల్లిబిల్లి క్రిష్ణ, లోనే శ్రవణ్, గొరిగె రవి, రంగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి'ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ప్రభుత్వం నేడు వరంగల్లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలను జయప్రదం చేయాలని తహసిల్దార్ పి.శ్రీనివాస్ మహిళలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో గల ఐకెపి భవనంలో ఏపీఎం పిట్టల నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల సమావేశంలో ఎంపీడీవో రాములు తో కలిసి ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు మండలం నుండి తొమ్మిది బస్సుల్లో 450 మంది మహిళలను తరలిస్తున్నామని తెలిపారు.

బెల్ట్‌షాప్‌లను ఎక్సైజ్ శాఖ నియంత్రించాలి

- 21న ఎక్సైజ్ శాఖ జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా
- సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జఫర్‌గడ్



జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్‌షాపులను ఎక్సైజ్‌శాఖ అధికారులు నియంత్రించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం)మండలకమిటీ సమావేశం కాటసుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో అడ్డు అదుపు లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను బెల్ట్ షాపులు మద్యాన్ని అధికధరలతో అమ్మిపేద ప్రజలజీవితాలను ఆరోగ్యాలను నాశనం చేస్తున్నాయన్నారు.నియంత్రించవలసిన ఎక్సైజ్‌శాఖ వైన్స్‌యజమానులకు సహకరిస్తూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిచే విధంగా సహకరిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈనెల 21న జిల్లా ఎక్సైజ్‌శాఖ కార్యాలయం ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, ఎండి షబానా,సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, రాపర్తి రజిత, యాతం సమ్మయ్య, ముక్కెర గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానీ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సోమవారం తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహి స్తున్న కుల గణన సర్వే గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరచారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-జనగామ



ఫార్మాకంపెనీ పేరుతో గిరిజనుల భూమిని లాక్కోవడాన్ని నిరసిస్తూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఛలో గాంధీభవన్ పిలుపునివ్వడంతో పోలీసులు సోమవారం గిరిజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టుచేసి జనగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసం దర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామినాయక్ మాట్లాడుతూ పోలీసుల అరెస్టులతో తమ ఉద్యమాలను ఆపలేరని స్పష్టంచేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో రోటిబండతండా, పులిచెర్లకుంటతండాల్లో గిరిజనలు ఎన్నోఏళ్లుగా సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములను ఫార్మాకంపెనీకోసం అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా భూములు లాక్కోవడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో వ్యతిరేకించెన గిరిజనులపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. వారిపై నమోదుచేసిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో శంకర్ నాయక్, అజ్మీర కనకరాజు, ధరంసత్ కొమురవెల్లి, భానోత్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వరంగల్ సభకు ఏర్పాట్లు : డీఆర్‌డిఏ పిడి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొనడానికి జిల్లా నుండి 4455 మంది స్వయం సహాయక సభ్యులు 99 బస్సులలో రేపు ఉదయం 9 గంటలకు హన్మకొండకు వెళ్తున్నట్లు డిఆర్‌డిఏ పీడీ వసంత సోమవారం తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా బ్యాంకు లింకేజి చెక్కుల పంపిణి, ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం ఉంటుందన్నారు. హ్యాండ్లూమ్స్, టెక్స్ టైల్ కి సంబంధించి అలాగే పెంబర్తి కి చెందిన బ్రాస్ వస్తువులతో ఆర్ట్స్‌కాలేజ్‌లో స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే యశశ్వనిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి చెరుపల్లి అశోక్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లలో భాగంగా భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తానని సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాసంపల్లి నాగయ్య, కోశాధికారి కొత్తకొండ శ్రీనివాస్, కమిటి సభ్యులు గజ్జిసంతోష్, తోడేటిఆంజనేయులు, తూటి పరుశరాములు, వన్నాల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్‌లో ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



ప్రమాదవశాత్తు దేవాదుల కెనాల్ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడి రైతుమృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని నేల పోగులలో చోటుచేసుకుంది . స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహిళ అబ్బయ్య (55) ట్రాక్టర్ పైన పడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు తమ వ్యవసాయ వద్దకు కెనాల్‌కాల్వగట్టుపై వెళ్లాల్సి ఉంటుందని ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ కాలువలో బోల్తాపడింది.మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రవణ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గిరిజన నేతల అరెస్టుల పట్ల ఖండన

నవతెలంగాణ-నర్మెట్ట

అరెస్ట్ చేసిన సేవాలాల్ సేన నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లగచర్ల గిరిజన రైతులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న సేవాలాల్‌సేన రాష్ట్రనాయకులు, కార్యకర్తలను, గిరిజన సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా రాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేస్తున్నారు.

ఈ అక్రమ అరెస్టులను సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో ఇంకాభారీఆందోళన కార్యక్రమం చేపడతామని కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఎదుర్కొంటామన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు సాధుల శ్రీనివాస్

వాకర్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



నిజాయితీ నిబద్ధతగల ఆదర్శ కమ్యూనిస్టుగా సాదుల శ్రీనివాస్ జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అన్నారు. సోమవారం మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం మరియు వాకర్స్ సంఘాల ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) మానుకోట జిల్లా కార్యదర్శిగా సాదుల శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న సాదుల శ్రీనివాస్ ఎంతోమందికి ఆదర్శనీయమని అన్నారు. పార్టీలకతీతంగా మానవ సంబంధాలను కొనసాగిస్తున్న మంచి స్నేహశీలి అని, కమ్యూనిస్టు పార్టీకి మూడవసారి కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉషోదయ వాకర్స అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు, కాబరబోయిన శ్రీనివాస్, అవారీ రంగన్న, భాస్కర్, వేణు మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా కుంట ఉపేందర్

హర్షం వ్యక్తం చేసిన బయ్యారం మండల కమిటీ

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి చెందిన కుంట ఉపేందర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎన్నిక అవ్వడంతో ఆ పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధుతో పాటు, మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కుంట ఉపేందర్ 1996లో ఎస్ఎఫ్ఐ బయ్యారం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని, 1998లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారని, 1999లో ఎస్ఎఫ్ఐ ఇల్లందు డివిజన్ అధ్యక్షుడిగా, 2000సంవత్సరంలో పూర్తి కాలం కార్యకర్తగా బయ్యారం మండలంలో కొత్తపేట ప్రాంతం ఆర్గనైజర్‌గా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శిగా పని చేశారని పేర్కొన్నారు. 2008లో గార్లలో జరిగిన సిఐటియు డివిజన్ మహాసభలో మొదటిసారిగా సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసు బేరర్ గా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. 2010లో సీపీఐ(ఎం) బయ్యారం మండల పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారని, జిల్లాల విభజన అనంతరం 2016లో నవంబర్ 16న మహబూబాబాద్ జిల్లా సిఐటియు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, 2017లో జరిగిన సిపిఎం మొదటి మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారని, 2022 డిసెంబర్ 9న గార్లలో జరిగిన సిఐటియు జిల్లా 3వ మహాసభలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారని, 2024 డిసెంబర్ 15న డోర్నకల్‌లో జరిగిన సిపిఎం జిల్లా 3వ మహాసభలో మొదటిసారిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఎన్నికైనారని తెలిపారు.

నాలాలను ఆక్రమించొద్దు

మున్సిపల్ కమిషనర్ పి. శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు



వ్యాపారస్తులు పట్టణంలో రోడ్డుకిరువైపులా నూతనంగా నిర్మించిన నాలాను ఆక్రమించొద్దనివ యన్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలాను దాటి వ్యాపారులు రోడ్డుమీదకు వస్తు న్నారని తమ దృష్టికి వచ్చిందని, రోడ్డుపై వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ నాలా వెలుపలా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. నాలా దాటి కొంతమంది వ్యాపారానికి సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు, మెట్లు, రేకులు వేస్తున్నారని, ఎవరైనా ఆక్రమించినట్టు కట్టడాలు నిర్మిస్తే మున్సిపల్ చట్టం-2019 ప్రకారం వారికి నోటీసు ఇవ్వకుండానే తొలగించబడుతుందని హెచ్చరించారు. నాలాల ఆక్రమణతో పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం, పక్కషాపుల వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ నాలా దాటకుండా వ్యాపారాలు చేసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

వరి కొయ్యలను కాల్చొద్దు

మండల వ్యవసాయ అధికారి భాస్కర్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రైతులు వరి పంట పొలాలను కోసిన వెంటనే వరికొయ్యలను కాలబెట్టడం వలన జరిగే నష్టాలు, వాటిని భూమిలో కలియ దున్నడం వలన కలిగే లాభాలను గురించి సోమవారం మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రైతులకు వివరించారు. వరి పంట కోసిన వెంటనే కొయ్యలను కాలబెట్టవద్దని,వరి కొయ్యలను కాలబెడితే సారవంతమైన నేల నిస్సారం వంతంగా అవుతుందన్నారు. విలువైన పోషకాలు నత్రజని భాస్వరం భూమిలో కోల్పోతుందని, భూమిలో ఉండాల్సిన ఆర్గానిక్ కార్బన్ శాతం పడిపోయి భూమి రాను రాను వ్యవసాయానికి పనికిరాకుండా పోతుందని రైతులకు వివరించారు. వరి కోయలను భూమిలో దున్నితే ఒక బస్తా సూపర్ వేయడం వలన భూమిలో అదే మురిగిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినయ్ పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రంగా తొర్రూరు దినదినాభివృద్ధి

మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

డ్యాజలింగ్ మారుతీ కారు ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణం వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆదర్శ ఆటోమోటివ్స్ షోరూమ్‌లో నూతనంగా మారుతీ నుండి వెలువడిన డ్యాజలింగ్ డిజైర్ కారుని తిరుపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తొర్రూరు లాంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఆదర్శ ఆటో మోటివ్స్ బ్రాంచ్ ద్వారా అనేకమంది కస్టమర్లకు మారుతీ సేవలు అందించడం అభినందనీయమన్నారు. అన్ని రకాల వ్యాపారాలకు అనువైన కేంద్రంగా తొర్రూరు అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజులలో కొత్తగా వచ్చిన డిజైర్ కారు అత్యధిక కొనుగోలు కావాలని ఆకాంక్షిస్తున్నానని, కస్టమర్లకు కూడా ఈ కారు అత్యధిక సేఫ్టీకి సంబంధించిన ప్రత్యేకతలు రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ గుగులోతు శంకర్, ఆదర్శ వరంగల్ సేల్స్ మేనేజర్ రేణుకుంట్ల అశోక్, తొర్రూర్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్, స్థానిక బ్యాంకు మేనేజర్స్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల

నేడు మండల కేంద్రంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఉదయం 10గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఐటీడీఏ పీవోను కలిసిన గూడూరు నాన్ ట్రైబల్స్ కమిటీ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు నాన్ ట్రైబల్ కమిటీ సోమవారం ఐటీడీఏ పీవోను ఏటునాగారంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గూడూరు, అయోధ్యపురం, గాజులగట్టు గ్రామాలను ఏ సంవత్సరంలో షెడ్యూల్ గ్రామాలుగా ఏర్పాటు చేశారు, షెడ్యూల్డ్ ప్రాంతాల భూమి బదిలీ నిషేధ చట్టం 1959 ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ మండలాల్లో ఏజెన్సీ గ్రామాలుగా ఉన్నాయి, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 1950 గెజిట్ ప్రకారం ఏ గ్రామాలు షెడ్యూల్ గ్రామాలుగా ఉన్నాయో రాతపూర్వకంగా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా ఇవ్వాలని గూడూరు నాన్ ట్రైబల్స్ కమిటీ పక్షాన దరఖాస్తు అందజేశారు. గూడూరులో నివసిస్తున్న నాన్ ట్రైబల్స్‌కు రక్షణ కల్పించాలని... ట్రైబల్స్‌తో పాటు సమాన హక్కులు కల్పించాలని విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ యుద్ధం కమిటీ కన్వీనర్ కత్తి స్వామి కో కన్వీనర్స్ మేరెడ్డి సురేందర్, నూకల ఉపేందర్, పాండవుల మల్లయ్య, పడాల నాగరాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యకు నిప్పు పెడితే నష్టాలే..

భూసారం దెబ్బతిని, దిగుబడిలో మార్పులు

వరి కొయ్య కలియదున్నితేనే లాభాలు

నవతెలంగాణ-పెద్దవంగర



వరి కొయ్యలకు నిప్పు పెట్టడం ద్వారా అనేక అనర్థాలకు దారితీస్తుంది. భూసారం పూర్తిగా దెబ్బతిని, పంట దిగుబడి గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాలు నశించిపోతాయి. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాలిపోతాయి. కొన్ని సందర్భాల్లో అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. మరికొన్ని కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. వరి కొయ్యకు నిప్పు పెట్టడం ద్వారా వాతావరణంలో కాలుష్యం పెరుగుతుంది. ఒక్కసారి కొయ్యకాళ్లను కాల్చితే వ్యవసాయం 20ఏండ్లు వెనుకబడినట్టేనని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించక పోవడంతో నిప్పు పెడుతున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ప్రతి గ్రామంలో కనబడుతున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

వరి కొయ్యలు పంటకు ఎంతో మేలు

వరి కొయ్యలు పంటకు ఎంతో మేలు చేస్తుంది. నేలలో వరికొయ్యలు కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 10శాతం వరకు పెరిగే అవకాశముంది. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2శాతం నత్రజని (యూరియా), 4 శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మధాతువులు పంటకు మేలు చేకూర్చుతాయి. నేలలో కరుగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటినిల్వ పెరుగుతుంది. ఒక టన్ను వరి గడ్డి కావాలంటే.. ఆ వరి పెరుగుదలకు 18.9 కిలోల పొటాషియం, 6.2 కిలోల నత్రజని, 1.1 కిలోల భాస్వరంతో పాటు కొంత మోతాదులో సూక్ష్మపోషకాలు అవసరం అవుతాయి. కొయ్యకాళ్లను భూమిలో కలియ దున్నితే, గడ్డి ద్వారా పోషకాలన్నీ తిరిగి నేలకు చేరడంతో పంట దిగుబడి పెరుగుతుంది.

వరికొయ్యకు నిప్పు పెట్టొద్దు



మట్టిలో కోటానుకోట్ల సూక్ష్మజీవులు ఉంటాయి. ఇవి పంటలకు అవసరమైన ఖనిజల వనాలు పుష్కలంగా అందిస్తాయి. తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటుగా భూసారం పెరిగి, అధిక దిగుబడి వస్తుంది. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యకు నిప్పు పెట్టొద్దు. పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.

గుగులోత్ స్వామి నాయక్ (మండల వ్యవసాయ అధికారి -పెద్దవంగర)

ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి

టీఎస్ యూటీఎఫ్

జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ



ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెటు ్టకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు. సోమవారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరిపెడ మండల 11వ మహాసభ మరిపెడ (బంగ్లా)లోని హార్ట్ ఫుల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు డీఏలు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒకటి మాత్రం ఇవ్వడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మిగతా డీఏలను ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ అనేది ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి కుటుంబాలను సైతం కష్టకాలంలో ఆదు కుంటుందని, ఆర్థికంగా తోడ్పడునందించే ఏర్పాటు చేయడం యూటీఎఫ్ సామాజిక బాధ్యతకు నిదర్శన మన్నారు. సామాజిక స్పృహతో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర యూటీఎఫ్‌కే ఉందన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఉపాధ్యాయుల తరుపున ప్రశ్నించే గొంతుక ఒక్క యూటీఎఫ్‌కే సాధ్యమన్నారు.జీవో 25ను వెంటనే రద్దు చేయాలని, జీవో రద్దు చేయకుంటే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు.

-యూటీఎఫ్‌లో చేరికలు

యూటీఎఫ్ విధానాలు, పోరాట పటిమను చూసి నూతనంగా యూటీఎఫ్‌లో చేరిన ఉపాధ్యాయులు జి. లింగానాయక్, రజిత, కళ్యాణి, నెహ్రూ, రాందాస్, వీరన్న, సరేష్‌ను సంఘంలోకి ఆహ్వానిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాఖుబ్, జిల్లా కార్యదర్శులు నామా వెంకటేశ్వర్లు, నందిగామ జనార్ధనాచారి, ప్రధానోపాధ్యాయులు రాంచంద్రు, మరళీకృష్ణ, మరిపెడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, సిహెచ్ ప్రభాకర్, యాకయ్య, లాల్‌చంద్, దేవ్లా, మారెడ్డి, రామకృష్ణ, మురళీకృష్ణ ,ఉప్పలమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయలి

ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

అదనపు కలెక్టర్ కె వీరబ్రహ్మాచారికి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. వీర బ్రహ్మాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం.25 వేలమంది చదువు కుంటున్నారు అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉంది అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదు ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారు అన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లుబోసు కుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిని చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్లు సూర్యప్రకాష్, జ్యోతి బసు నాయకులు, కెవిపిఎస్ నాయకులు మహేందర్ ,వీరేందర్,యాకన్న పాల్గొన్నారు

కురవి : బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు, మాలోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళిత, 6వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని,ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్ నాయక్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు,కొలిపాక వీరేందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

మాతృ మరణాలను తగ్గించాలి

- డాక్టర్ జి మురళీధర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ వైద్యశాలలో, పీహెచ్‌సీలోల మాతృ మరణాలు తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ అన్నారు. సోమవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో మెటర్నల్ డెత్ సమీక్షా సమావేశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కురివి, తొర్రూరు వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాల రేటు తగ్గించాలని, మరణాలు జరగకుండా, గర్భిణుల నమోదు మొదలుకొని, ప్రసవం అయ్యేవరకు ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణులు రక్తహీనత లేకుండా, పౌష్టికాహారం తీసుకునేలాగా, కమ్యూనిటీలో అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్స్ అందించాలని, గర్భిణుల నమోదు 12వారాల్లో జరగాలని, మొదటి రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మూడు నాలుగు చెకప్పులు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో చూయించుకోవాలన్నారు. గర్భిణులు 102 వాహన సేవలను వినియోగించుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకష్ట, రుక్ముద్దీన్ డిపిఎం, ఎల్ డి కంప్యూటర్ మనోహర్ వైద్యాలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు..

రేషన్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని జగ్గుతండా పంచాయతీ బంజారా తండాలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ దుకాణాన్ని మాజీ ఎంపీపీ గూగులోత్ కిషన్ నాయక్ సోమవారం ప్రారంభించారు. దశాబ్దాల కాలంగా తండా ప్రజలు రేషన్ కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వానికి కొత్త దుకాణం మంజూరు చేయాలని విన్నవించడంతో ప్రభుత్వం స్పందించి నూతన దుకాణాన్ని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.పేద ప్రజల ప్రయోజనార్థం వెంటనే స్పందించి సిఫారసు చేసి దుకాణం మంజూరు చేయించిన తాహసిల్దార్‌కు, ప్రభుత్వానికి తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.



యువకుడి మృతి.. అయిదుగురికి ప్రాణదానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఎల్బీజీ నగర్‌కు చెందిన భిక్షపతి-మంగమ్మ దంపతుల కుమారుడు బొజ్జ వరుణ్ (23) రోడ్డు ప్రమాదానికి గురికావడంతో అతని బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు సూచించారు. దీంతో వైద్యుల సూచన మేరకు అతని రెండు కండ్లు, రెండు కిడ్నీలు, లివర్‌ను దానం చేశారు. యువకుడి అవయవాలను దానం చేయడంతో తల్లిదండ్రులను పలువురు అభినందించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులకు ఆసరా లేకుండా పోయిందని, ప్రభుత్వం తరుపున యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

బంగారు, వెండి ఆభరణాల అపహరణ

చిన్నవంగర లో ఘటన

నవతెలంగాణ-పెద్దవంగర

తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, చిన్నవంగర గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భోదేపల్లి అశోక్, రోజూ మాదిరిగానే ఇంటికి తాళం వేసి, వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్ళాడు. అతని కుమారుడు పాఠశాలకు నుండి ఇంటి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి, తలుపులు తెరిచి ఉన్నాయి. వెంటనే ఫోన్ చేసి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని తండ్రికి సమాచారం ఇచ్చాడు. అశోక్ వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువా, ట్రంకు పెట్టెను పగులగొట్టి అందులో ఉన్న 3 తులాల బంగారు పుస్తెల తాడు, 4 తులాల బంగారు కమ్మల బుట్టాలు, 85 తులాల వెండి పట్టీలు, కాళ్ల కడియాలు చోరి జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితుడు అశోక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గర్భిణులు పౌష్టిహారం తీసుకోవాలి

తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-తొర్రూరు



గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇన్చార్జి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి మేరకు పోషకాహార పంపిణీకి నర్సింగ్ ఆఫీసర్ జి.పద్మావతి చేయూతను అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల గర్భిణులు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్యసమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. దాతల సహకారంతో గర్భిణులకు పోషకాహారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గిరి ప్రసాద్, మిరాజ్, ప్రియాంక మానస, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/నెల్లికుదురు



అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నెల్లికుదురు మండల సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల చంద్రమౌళిని మునిగలవీడు మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నల్లని నవీన్‌రావు సోమవారం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అందరికీ సుపరిచితులైన చంద్రమౌళి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ అనారోగ్యానికి గురికావడం దురదృష్టకరమని, అతను త్వరగా కోలుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకులు అధికారంలో ఉండి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పాట ప్రజల చైతన్య దీపిక

రచయిత కవి కందుల ప్రేమ్‌కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్



పాట ప్రజల చైతన్య దీపిక అని, ఎంతో హదయాలను కదిలిస్తూ ప్రజలను సన్మార్గంలో నడిపిస్తుందని రచయిత, కవి కందుల ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా హైస్కూల్ స్థాయి విద్యార్థిని, విద్యార్థులకు 'దేశభక్తి గీతాల' పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సినీగేయ రచయిత, 'అమ్మకు దండం పెడతా పుస్తకం' రచయిత కవి కందుల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పాట ప్రజల చైతన్య దీపిక అని అన్నారు. పాట పరిధి చిన్నది పవర్ గొప్పది, పాట మాట కన్నా, ఆ మాటకొస్తే తూటా కన్నా, ఇంకా అంటే అణువు కన్నా, ఎక్కువ పెట్టిన ధనస్సు కన్నా, మహాశక్తివంతమైంది అన్నారు. పాట మల్లెల్ని కాదు మంటల్ని కూడా చిమ్ముతుంది, అది చేతాడంతా వ్యాసమైన, ఉపన్యాసమైన ,'మూడు నిమిషాల పాటకు' సాటి రాదు అన్నారు. తన రాగంతో రసరమ్య లోకాలను సృష్టిస్తుందరిచ తన లయ లహరిలో ఊయలూపుతుందన్నారు. తన భావాన్ని సూటిగా, దాటిగా, నాటి ఆలోచింపజేస్తుందని తెలిపారు. ఆచరణకు పురిగొల్పుతుంది అనే పాట పోరాటాల బాటగా మారి అక్రమలను అడ్డుకొని కోటగా నిలిచిందని తెలిపారు. స్వరాష్ట్రం వచ్చిందంటే పాటే ప్రధాన ఆయుధమైందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత లైబ్రెరియన్స్ జి విజయేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, అబ్బగాని భాస్కర్ పాల్గొన్నారు.

నేడు గణపురం లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు ఏఈ వెంకటరమణ సబ్ ఇంజనీర్ రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. లోకల్ కోర్టు లో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్స్ మార్చటం, లో ఓల్టేజ్ ఎచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, లోపాలు వున్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసెస్ మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకాన్నికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారుల వ్రాతపూర్వకంగా తమ పిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ పిర్యాదులు ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు స్వీకరించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

9,10,11న బీసీ ఆజాది ఫౌండేషన్ బస్సు యాత్ర

- బీసీబి జేఏసీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సమగ్ర కులగణను దేశవ్యాప్తంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 9,10, 11 తేదీలలో బీసీ ఆజాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు రాదండి దేవేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కుల గణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, వెంటనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను చేపట్టి బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు సదిరం చిరంజీవి ప్రవీణ్ కుమార్ పావురాల బిక్షపతి, తాళ్లపల్లి శ్రీనివాస్, గుండాల రమేష్, మంగ తదితరులు పాల్గొన్నారు.

అపోహపడొద్దు... ప్రజలు ధైర్యంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్ గోపాల్‌రావు

నవతెలంగాణ- ములుగు



దయ్యాలు, భూతాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అపోహ పడవద్దని, ధైర్యం ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు తెలిపారు. ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి జంగాలపల్లి గ్రామంలో సోమవారం జిల్లా మాతాసంరక్షణ ఆరోగ్యం, పోషణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌చార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రసాద్, వైద్య సిబ్బందితో కలిసి వ్యాధులపై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందంతో గ్రామంలో పర్యటించి డీఎంహెచ్ఓ మాట్లాడారు. జంగాలపల్లిలో ఇప్పటివరకు జరిగిన మరణాలు దీర్ఘకాలిక వ్యాధులు, వృద్ధాప్యంలోని సహజ మరణాలే అన్నారు. మూఢనమ్మకాలు నమ్మవద్దని, ఆర్ఎంపి, పిఎంపిల వద్ద చికిత్స తీసుకో కూడదని అన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారందరూ పరీక్షలు చేసుకోవాలని, తగు మందులు వాడాలని అన్నారు. అనంతరం డీ డీఎం హెచ్వో ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్, ఎంఎల్ హెచ్పిఎస్ సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో ర్యాలీని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది బాల బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. జంగాలపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 180 మందికి వైద్య సేవలు అందించారు. 22 మందికి ములుగు టిహబ్ వారు రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం, ఆరోగ్య విస్తరణాధికారి జె. సురేష్, సూపర్వైజర్స్ దేవేందర్, మేరీ, వసంతకుమారి, ఉమారాణి ,ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో ములుగు జిల్లా మొదటి స్థానం(87.1శాతం)

- ప్రజలు భాగస్వాములైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ -ములుగు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రంలోనే ములుగు జిల్లా 87.1శాతంతో మొదటి స్థానంలో ఉంచినందుకు గాను జిల్లా కలెక్టర్‌ని జిల్లా, మండల, గ్రామ అధికారులను సర్వేలో భాగస్వాములుగా ఉన్న ప్రజలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ధన్యవాదాలు తెలిపారు. సోమవారం విలేకర్లతో సీతక్క మాట్లాడుతూ దేశ చరిత్రలోనే అపూర్వమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ సమాజపు సంక్లిష్టతకు, మౌలిక సమస్యలకు అద్దం పట్టేలా ఈ సర్వే జరుగుతుందని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఇచ్చిన వాస్తవిక అంచనాలు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశన చేయడమే కాదు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు దోహదపడేవిగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా భూమి, నీరు, నీడ, ఉపాధుల కోసం తపిస్తున్నారని సర్వే నిగ్గు తెలుస్తుందన్నారు. ఆ లక్ష్యాల సాధనకు అన్ని వర్గాలను కలుపుకొని సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



ఘనంగా జిల్లా గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్ర గ్రంథాలయం ములుగు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా 5వ రోజు సోమవారం పాఠశాల, కళాశాల విద్యార్థి విద్యార్థినీలకు వకృత్వ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంకు సముద్రాల శ్రీనివాసచారి, ఎం నాగేందర్, ఏళ్ల మధుసూదన్, పెండం రవీందర్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.



న్యాయ సలహాలపై అవగాహన కలిగి ఉండాలి

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ- ములుగు

బాల్యవివాహాల చట్టం, పోక్సో చట్టం, ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం సోమవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ఇంచర్ల గ్రామ సమీపంలో అంజన పైప్స్ కంపెనీని సందర్శించారు. బాలకార్మికుల నిర్మూలనకై పాటుపడాలని, చిన్న పిల్లలతో పనిచేయించడం నేరం అని అన్నారు. అలాగే ఉచిత న్యాయ సలహాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పూర్తి : ఎంపీడీవో

నవతెలంగాణ-మంగపేట:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక కుల గణన సమగ్ర సర్వే పూర్తయినట్లు ఎంపిడిఓ బద్రు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా సర్వేను చేపట్టి సకాలంలో పూర్తి చేసినట్లు వెల్లడించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో గల 124 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో మొత్తం 104 మంది ఎన్యుమరేటర్లు పదిమంది సూపర్వైజర్ల సహకారంతో మొత్తం 14979 కుటుంబాలను సర్వే చేసి సమగ్ర సర్వేను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సర్వేలో పాల్గొనని కుటుంబాలు ఏవైనా మిగిలి ఉంటే వారు సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శులను సంప్రదించి సర్వే ఫారాలను నింపాలని తెలిపారు.

జ్వరంతో బీఆర్ఎస్ యువ నాయకుడు మృతి

- శోకసందంలో పలు గ్రామాలు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎనగంటి భద్రయ్య జ్వరంతో సోమవారం హను మకొండలోని ప్రైవేట్ హాస్పిటల్లో మృతిచెందారు. భద్రయ్య మూడు రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యాడు. మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని శ్రీ చక్ర హాస్పిటల్‌లో చేర్పించారు. ఆయనకు తీవ్ర జ్వరంతో మూత్రపిండాలు దెబ్బతిని ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రోదించారు. కాగా భద్రయ్య బీఆర్ఎస్ ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలో పనిచేశాడు. ఎలాంటి స్వలాభం, పదవులు ఆశించకుండా పార్టీకి కట్టుబడి క్రమ శిక్షణగా పనిచేసిన కార్యకర్తగా ఎదిగాడని పలువురు నాయకులు పేర్కొన్నారు. భద్రయ్య మృతి పలువురు ప్రజాప్రతినిధులను, వివిధ పార్టీల నాయకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. నార్లాపూర్ పరిసర గ్రామాలైన ఎలుబాక, పడిగాపూర్, కాల్వపల్లి, బయ్యక్కపేట, కాల్వపల్లి కన్నెపల్లి గ్రామాల ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.



బెగుళూరు మల్లికార్జున స్వామి టెంపుల్
చైర్మన్‌గా తిరుపతియాదవ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బెగుళూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి నూతన కమిటీని గ్రామంలోని పెద్దల సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో ఈ జాతరను అంగరంగ వైభవంగా మూడురోజుల పాటు జరుపుకుంటారు. ఈ జాతరకు ఉమ్మడి మండలంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయంను దర్శించుకుంటారు. జాతరను ఉద్దేశించి మూడు సంవత్సరాలకోసారి నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటారు. అందులో భాగంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్‌గా ములకల తిరుపతియాదవ్, వైస్ చైర్మన్ గా ఆకుల సంతోష్, ప్రధాన కార్యదర్శి గా బాసాని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా చల్లా సమ్మయ్య, కోశాధికారిగా చల్లా రజెష్, కార్యవర్గ సభ్యులుగా ములకల పోచమల్లు, దూలం రాజయ్య, తిమ్మరాజు బ్రహ్మం, గాయ కొమ్మలి, సుంకే రాజేష్, ఆకుల లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ఉడతా గురువయ్య, యాదవ్ వోగ్గు రాజు, యాదవ పెద్దగోళ్ళ, ములకల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

గోదావరి నది హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



కార్తీక మాసం ప్రతి సోమవారం గోదావరి హారతి కార్యక్రమం లో భాగంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి గోదావరి నది వద్దకు చేరుకుని ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. ఆల య సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం అభిషేక మండపం వద్ద దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు దేవస్థానం నుండి పసు పు, కుంకుమ, అక్షింతలు, గాజులు ప్రసాదంగా అందజేశారు. సోమవారం వివిధ రకాల టికెట్లపై, ప్రసాదాల అమ్మకంపై ఆదాయం రూ.4,00,000 వచ్చినట్టు పర్యవేక్షకులు తెలిపారు.

కోటగుళ్లలో ఘనంగా కార్తీక పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని కార్తిక సోమవారం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వర పూజ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, లలితా దేవి దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు వాయినాలు సమ ర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

లబ్ధిదారులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహా రాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో కాటారం మండలంలోని రేగులగుడెం గ్రామానికి చెందిన రత్న ముకుందర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి ద ష్టికి తీసుకపోయారు.వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

'అయిలి మారుతి' ఉదారత

నవతెలంగాణ-మహదేవపూర్



హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ఐరబోయిన రాజ్ కుమార్ ఐదు నెలల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతని చిన్నతనంలోనే అమ్మ కూడా చనిపోయింది వారి నాన్న బీడీలు చుట్టు కుంటూ కష్టపడుతూ రాజ్ కుమార్‌ని ఉన్నత చదువులు చదివించాడు ఎదిగిన కొడుకు ఉద్యోగం చేసి చూసుకుంటాడు అనుకున్న వారి నాన్న కలలు కలలాగే మిగిలిపోయాయి. రాజకుమార్ రెండు కిడ్నీలు చెడిపోవ డంతో మంచానికే పరిమితమయ్యాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యానికి కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి స్పందించారు. సోమవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుం బానికి ధైర్యం చెప్పి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధా లుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రానికి చెందిన కోడెల నర్సయ్య ఇటీ వల మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబానికి మండల కేంద్ర మున్నూరు కాపు సంఘం నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు ఆకుల రవీందర్, ఉపాధ్యక్షులు ర్యాకం రవీంద ర్, అకుల ఆదిరెడ్డి, అల్లం రా జు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా యువజన ఉత్సవాలలో
ములుగుపల్లి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మహదేవపూర్

సింగరేణి ఆడిటోరియం భూపాలపల్లిలో జరిగిన జిల్లా యువజన సర్వీసు క్రీడలు, సైన్స్ మేళాలో జిల్లాస్థాయి పోటీలలో భాగంగా మహాముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. స్వామి వివేకానంద జీవిత చరిత్ర మీద జరిగిన వ్యాసరచన పోటీలలో పదవ తరగతి విద్యార్థిని తాల్లపల్లి రిషిత ప్రథమ బహుమతి సాధించగా, సోలో సాంగ్స్ విభాగంలో జిల్లా స్థాయిలో పదవ తరగతి విద్యార్థిని చిర్ర సౌజన్య, సోలో డాన్స్ పోటీలలో పదవ తరగతి విద్యార్థిని చిర్ర అన్విత తృతీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ క్రీడల అధికారి లావుడ్యా జైపాల్ ,జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి యేసిజీఈ మండల రవీందర్ రెడ్డి, డిసీఈబి సహాయ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ సదరు విద్యార్థులకు మేమంటోలు ప్రశంసా పత్రాలను అందజేశారు. సోమవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి,గైడ్ టీచర్లు కామిడీ సతీష్ రెడ్డి , ఎస్. చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్, సకరము నాయక్, యాదగిరి, సుధాకర్ రెడ్డి వెంకటేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామస్తులు వారిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శివన నవదీప్

నవతెలంగాణ-మహదేవపూర్



జిల్లాస్థాయి యువజన కళోత్సవాల్లో భాగంగా డ్రాయింగ్‌లో 9వ తరగతి విద్యార్థి మద్దిరాల శివ నవదీప్ మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపి కయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం మహదేవపూర్ బాలుర పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బి రాజిరెడ్డి, గైడ్ టీచర్ ప్రభాకర్ రెడ్డి , ఇతర ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినిని అభినందించారు.

సేవాలాల్ సేన నాయకుడి అరెస్టు

నవతెలంగాణ-గణపురం



కొడంగల్ నియోజక వర్గం లగచర్ల గిరిజన లకు మద్దతుగా గాంధీ భవన్ ముట్టడికి వెళ్తున్న సేవాలాల్ సేన నాయకులను సోమవారం పోలీసులు ముం దస్తు అరెస్ట్ చేశారు. సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు, నాయకులను పోలీ సులు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాన్ని ఆపలేరని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ తెలిపారు.

రుసుం వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం పుణ్యక్షేత్రం అభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో కాళేశ్వరం ఆలయానికి వచ్చే వాహనాలకు పార్కింగ్ రుసుము వసూలు టెండర్ నిర్వహించింది. ఆ టెండర్ లో నెగ్గిన వారు కాళేశ్వరం వచ్చే వాహనాలకే రుసుము వసులు చేయాలి. గ్రామ పంచాయతీ పరిధిలోనే రుసుము వసూలు చేయాలి. అలా కాకుండా జాతీయ రహదారి పైన ఇసుక లారీలకు ఇతర భారీ వాహనాలకు రుసుము వసూలు చేస్తున్నారని సోమవారం ప్రజావాణిలో కాళేశ్వరం గ్రామానికి చెందిన యువకులు మేకల మహేష్ రెవెల్లి రాకేష్, ఇతరులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ నిభందనలు అతిక్రమించి రుసుము వసూల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.





ఉనికి కోసమే...దుద్దిళ్ల సోదరులపై ఆరోపణలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

చల్లా నారాయణరెడ్డి, పుట్ట మధులు మంథని నియోజకవర్గంలో తమ ఉనికి కోల్పోతున్నామని కావాలనే రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబుపై నిరాదరమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆరోపించారు. సోమవారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా మంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. మంత్రి, ఆయన సోదరుడి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని,ఇప్పటికైనా బేషరతుగా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పుట్ట మధున్నారు. దుద్దిళ్ల కుటుంబం స్వర్గీయ శ్రీపాద ఇరవై ఏళ్ళు, శ్రీదర్ బాబు ఇరవై ఏళ్ళ రాజకీయ చరిత్రలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న ట్టు చెప్పారు. నాలుగేళ్ళ పుట్ట మధు పాలనలో నియోజకవర్గంలో హత్యలు, హత్య రాజకీయాలతో ప్రజలు ఆందోళనకు గురైన విషయం నిజం కాదని ప్రశ్నించారు. చల్లా నారాయణరెడ్డికి దుద్దిళ్ల కుటుంబం రాజకీయ భిక్ష పెడితే దుద్దిళ్ల కుటుంబంపై నిరాదారమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. పుట్ట,చల్లా కుమ్మక్కై నిచపు రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, చంద్రగిరు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి కృషి చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరీ రవీందర్.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా, వైద్యం ఉపాధి నివాస గృహం, సాగుభూమి సౌకర్యాలు కల్పించి, వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ అన్నారు. సోమ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ కు టుంబాలు దాదాపు కోటకిపైగా ఉన్నాయన్నారు. కేజీ టు పీజీ విద్యను అందిం చాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందించాలని అన్నారు. అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలన్నారు. అర్హులైన ప్రజలకు సాగునీటి సౌకర్యంత ఎకరం వ్యవసాయ సాగు భూమి కేటాయించాలన్నారు. అర్హులైన వారికి ఇల్లు నిర్మించివ్వాలన్నారు. లేదం టే దశలవారీగా రిలే నిరసన, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కండె రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కోశాధికారిచిలపాక నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రి స్వామినాదన్, గుండ్ల ఓంకార్, రత్న రమేష్, బండారి దశరథం, బోయిని ప్రసాద్, చెరుపెల్లి నవీన్, లాపాక రవి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గయ్య కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధి జంపంగావాయి (కొత్తూ రు) గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ తండ్రి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుం బాన్ని పిఏసిఎస్ డైరెక్టర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు యాషాడ మల్లయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పురుషోత్తమ నారాయణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పరామర్శించారు. దుర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్ రెడ్డి, నారాయణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హమాలీ కార్మికుడు మృతి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన అచ్చ శ్రీను అనే హమాలీ కార్మికుడు అనారోగ్యంతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందారని కార్మికులు తెలిపారు. ఆయన ఇంటికి వెళ్లి నాయకులు ప్రజా సంఘాల నేతలు కార్మిక సం ఘాల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీను కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

దయ్యం వదంతులు అవాస్తవం

యూట్యూబ్ లో అసత్య ప్రచారం చేస్తే కేసులు

నమోదు చేస్తాం : ములుగు డీఎస్పీ నలువల రవీందర్



నవతెలంగాణ -ములుగు

దయ్యం ఉందంటూ వస్తున్న వదంతులు అవాస్తవమని, వీక్షకుల సంఖ్య కోసం యూట్యూబ్ లో అసత్య ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని ములుగు డీఎస్పీ నలువల రవీందర్ తెలిపారు. సోమవారం జంగాల పల్లి గ్రామాన్ని ఎస్సై వెంకటేశ్వర్ రావుతో కలిసి ఆయన సందర్శించి ప్రజలను చైతన్యపరచారు. జంగాలపల్లి గ్రామంలో ఈ మధ్య కాలంలో 17 మంది మరణించారన్నారు. అందులో 11 మంది 70 ఏళ్లకు పైబడిన వారు వృద్ధాప్య స్థితిలో ఉండి మరణించారన్నారు. మరో ముగ్గురు తీవ్రంగా మద్యం తాగడం వల్ల మరణించగా ఒకరు గుండెపోటు, మరొకరు పస్తులు వల్ల , ఒక్కరు సరైన వైద్యం లేక నాటు పసరు వాడి మరణించడం జరిగిందని అన్నారు. కొందరు యూట్యూబ్లో వీక్షకుల సంఖ్య పెరగడం కోసం కావాలనే అసత్య ప్రచారాలు చేయడం జరుగుతుందని ఇకపై ఎవరైనా అటువంటి అసత్య ప్రచారాలు చేస్తే వారిపైన చట్ట ప్రకారం కేసులు విధిస్తామని తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

7

జయశంకర్

భూపాలపల్లి-ములుగు

మంగళవారం నవంబర్ 19, 2024



బెస్ట్ అవలేబిల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మహేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుర్రం దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 19వేల మంది దళిత పిల్లలు 6 వేలమంది గిరిజన పిల్లలు మొత్తం 25వేల మంది చదువుతున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా 175 కోట్ల చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోతపడే అవకాశం ఉందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 నెలలు చెల్లించలేదని. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది నడుస్తున్న బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు.దీంతో ప్రైవేట్ పాఠశాల ల యజమాన్యాలు పిల్లలకు భోజనాలు వసతి కల్పించట్లేదన్నారు. ప్రభుత్వం స్పందించి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, నిర్మల్, సురేష్, చందు, రాజేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్ లో ఉన్న బిల్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ అడ్మిషన్ ఆఫీసర్ సమ్మయ్య కి వినతి పత్రం అందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్లు మాట్లాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు తమ చదువులు నష్టపోతున్నారని, వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించి బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు డి, భరత్, అనిల్, విక్రమ్, శ్రావణ్, వినయ్ పాల్గొన్నారు.

రెగ్యులర్ అడిషనల్ కలెక్టర్ను నియమించాలి : రాజమల్ల సుకుమార్

నవతెలంగాణ-మంగపేట

స్థానిక సంస్థల కు రెగ్యులర్ అడిషనల్ కలెక్టర్ ను నియమించాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ కోరారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బదిలీల్లో వెళ్లిన తరువాత రెగ్యులర్ అడిషనల్ కలెక్టర్ లేకపోవడంతో స్థానిక సంస్థల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పంచాయతీ రాజ్ వ్యవస్థలో క్షేత్ర స్థాయిలో క్రియ శీలక భూమిక పోషించే ఐఏఎస్ అధికారిణి అడిషనల్ కలెక్టర్ గా నియమిస్తే ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు చేరుతాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఒక ఐఏఎస్ అధికారిని స్థానిక సంస్థలకు రెగ్యులర్ అడిషనల్ కలెక్టర్ ను నియమించాలని సుకుమార్ కోరారు.

ఎరువు.. మరింత బరువు ?

మండల రైతులపై రూ.80లక్షల భారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

యాసంగి పంటల సాగు ప్రారంభించగానే కంపెనీలు మూడు రకాల ఎరువుల ధరలు పెంచి రైతన్నలపై భారం మోపాయి.రైతులు ఎక్కువగా వాడే 20-20-013, 14-35-15, 24-24-0 కాంప్లెక్స్ రకాల ఎరువుల ధరను పెంచాయి. గత వానాకాలం సీజన్లో 20-20-013 బస్తా ధర రూ..1,200 ఉండగా ఇప్పుడది రూ.1,300కు చేరింది. 14-35-14 బస్తా రూ.1,700 నుంచి. 1,8005 వరకు చేరింది. 24-24-0 బస్తా రూ.1,700 నుంచి రూ.1,800కు పెరిగింది. తద్వారా మండల రైతులపై అదనంగా రూ. 80 లక్షల వరకు భారం పడనుంది.అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరిగి రూపాయి విలువ పతనమవటంతో ఆ ప్రభావం ఎరువుల తయారీకి వాడే పాస్పారిక్ ఆమ్లం, అమ్మోనియా లాంటి ముడిసరకులపై పడింది. అందువల్లే కొన్నిరకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచామని సంబంధిత కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. గత సెప్టెంబర్ వరకు అంతర్జాతీయ విపణిలో టన్ను పాస్పారిక్ ఆమ్లం 950 డాలర్లు పలకగా ఇప్పుడు సుమారు 1,050 డాలర్లకు చేరింది. ఈ ఏడాది వర్షాలు సమ ద్ధిగా కురవటం, సాగునీరు పుష్క లంగా ఉండటంతో రైతులు పెద్దఎత్తున యాసంగి పంటల సాగుకు పూనుకుంటున్నారు. వరి, మొక్కజొన్న పంటల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. సంబంధిత పంటలకు డీఏపీ, యూరియాలకు డిమాండ్ ఏర్పడింది. ఇదే అదునుగా కొన్ని ఎరువుల కంపెనీలు డీఏపి,యూరియాకు దుబ్బు గుళికలు, నానో యూరియా పోటాష్ వంటి పోషకాలను లింకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని రిటైల్ డీలర్లు ఆరోపిస్తున్నారు రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా,లింకులు పెట్టకుండా సరఫరా చేసేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ప్రస్తుతం ఎరువుల ధరలు ఇలా....

20-20 -013 రూ.1,300	
డీఏపి రూ.1,350	
14-35-14 రూ.1,800	
28-28-0 రూ.1,700	
పోటాష్ (ఎంఓపి)రూ.1,500	
10-26-26 రూ.1,470	
అమ్మోనీయం సల్ఫేట్ రూ.925	
15-15-15 ఫ్యాక్ట్ రూ.1,250	
24-24-0 రూ.1,800	
యూరియా 45 కిలోల బస్తా రూ.266	
16-16-16 రూ.1,375	
12-32-16 రూ.1,470	
20-20-013 ఇఫ్కో రూ.1,200	

డీఏపీ ధరల్లో మార్పుల్లేవు...

డీఏపీ ధర పెరిగిందని ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వదంతులు షికారు చేస్తున్నాయి. డీఏపీ బస్తా ధర రూ.1,350కు రైతులకు డీలర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని, దీని ధర పెరగలేదని కంపెనీలు చెబుతున్నాయి. గత అక్టోబర్ లోనే కేంద్ర ప్రభుత్వం టన్నుకు అదనంగా రూ. 175 వరకు రాయితీ పెంచటంతో వచ్చే నెలాఖరు నాటికి డీఏపీ ధర పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు.

ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నేడు మంగళవారం నిర్వహించే ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ సోమవారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మహిళ విజయోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. స్వరాష్ట్రం ఏర్పడి గత పది సంవత్సరాల నుండి రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలించి మిలుగు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ముప్పై ఎళ్ళు వెన్నక్కీ తీసుకెళ్లినట్లుగా తెలిపారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరిగి ఏవర్గ ప్రజలు ఏం కోరుకుంటున్నారని అవగాహన చేసుకుని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా మేనిఫెస్టో రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నాకూడా ఆ మినిఫెస్టోలో పొందుపర్చిన విధంగానే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కానీ బీఆర్ఎస్,బీజెపి పార్టీలు ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వకపోగా ప్రతిపక్ష పాత్ర పోసించకుండా అబద్దాలను నమ్మించే క్రమంలో రాష్ట్ర ప్రజలను తికమక చేస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు.స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా ఒక లక్ష మంది మహిళ సోదరిమణులతో మహిళ సదస్సు ఏర్పాటు చేయడం హర్షించ విషయమన్నారు.మహిళ సోదరి మణులు అధిక సంఖ్యలో పాల్గొని మహిళ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.



ఇందిరా గాంధీ మహిళ శక్తి విజయోత్సవ సభ

విజయవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

నవతెలంగాణ - ములుగు

ఇందిరా గాంధీ మహిళ శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేయాలనీ,ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పిలుపునిచ్చారు. నేడు మాజీ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ సుబేదారి ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో మధ్యాహ్నం 02.00 గంటలకు జరిగే 10 నెలల ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క తో పాటు క్యాబినెట్ మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లు,ఛైర్మన్లు పాల్గొననున్నారని అన్నారు. భారీ బహిరంగ సభకు జిల్లా లోనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులతో పాటు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

25న కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం లో ఈనెల 25 న చివరి సోమవారం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఈ కళ్యాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు మోటపోతుల రవీందర్ సరిత దంపతులు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా లగ్న పత్రికను వేద పండితుల ద్వారా ఆహ్వాన పత్రికను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నిరాధార ఆరోపణలు తగవు

నవతెలంగాణ-మహాదేవపూర్

మంత్రి శ్రీధర్ బాబు, వారి సోదరుడు శ్రీను బాబుపై నిరాధార ఆరోపణలు తగవని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ, మండల ఎన్ ఎస్‌యుఐ అధ్యక్షులు రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం వారు వేరువేరుగా విలేకర్లతో మాట్లాడారు. పూటకో పార్టీలు మారే పుట్ట మధు, చల్ల నారాయణ ల మాటలు చూస్తుంటే ఊసరవెల్లి కూడ సిగ్గు పడే అవకాశం ఉందని అన్నారు. పుట్ట మధును హత్య చేసేందుకు తనను ప్రేరేపించాడని చల్ల నారాయణ రెడ్డి మతి పోయి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో శ్రీధర్ బాబు తోటి ఎదిగి నాలుగు, ఐదు పర్యాయాలు పదవులు అనుభవించిన ఆయన ఇతర పార్టీలోకి వెళ్లి ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పోలీసులు ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులను సోమవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో గిరిజన లంబాడిల భూములను ఫార్మ కంపెనీ కోసం అక్రమంగా లాక్కుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరీక్షిస్తూ సోమవారం చలో కొడంగల్ కార్యక్రమాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారనే నెపంతో మహబూబాద్ జిల్లాకు చెందిన కీలక లంబాడి హక్కుల పోరాట సమితి నేతలైన గుగులోత్ హరినాయక్, బోడా లక్ష్మణ్ నాయక్, ఇతర సంఘాల నాయకులు గుగులోత్ భీమానాయక్ బోడ రమేష్‌లను టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ అక్రమ అరెస్టులను సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. లంబాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లంబాడీలపైనే దాడులు దౌర్జన్యాలు చేసి లంబాడీల భూములను గుంజుకోవాలనుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శమని, దీనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



ముమ్మరంగా కొనసాగుతున్న కుటుంబ సర్వే

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. మండలంలో 41గ్రామ పంచాయతీలో 18,572 కుటుంబాలకుగాను 14వేల244 కుటుంబాలను సర్వే సిబ్బంది పూర్తి చేశారు. ఆదివారం నాటికి 76,7 శాతం సర్వే పూర్తయింది. ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, ఎన్యుమరేటర్లు నిర్వహణ తీరుపై పర్యవేక్షిస్తున్నారు.



పూలే నేషనల్ అవార్డుకు ఎంపికైన 'ముంజాల'

నవతెలంగాణ-గూడూరు

మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు-2024కు బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మారావు పేట గ్రామానికి చెందిన ముంజాల రాజేందర్‌గౌడ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వానపత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు.



సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 19న హనుమకొండలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అంజయ్య మాట్లాడారు. కాంగ్రెస్ 11నెలల పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7వరకు విజయోత్సవ సభలు నిర్వహించాలని, ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళాశక్తి సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెల్ కోఆర్డినేటర్ వెంకట నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, డిసిసి ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి, ఐఎన్‌టియుసి టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శులు, బొల్లు రాజు ఆవుల సతీష్, బందారు చిరంజీవి, నాయకులు గోనె శ్యామ్ సిరిపురం వీరన్న, మైనార్టీ సెల్, నాయకులు నాజర్, నజీర్, జాకీర్‌మియా, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మహిళలు వినోద సరస్వతి కళావతి, రాజమ్మ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న అన్నారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు ఆదర్శ నగర్ సీపీఐ ఆఫీస్ వద్ద జరుగుతున్న సిసి డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి తను సూచన చేశారు. అభివృద్ధి పనులు నాణ్యతగా చేయాలని, నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు స్వాతి శంకర్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు



ఇంటింటి సర్వేకు ప్రజల సహకారం...

నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరిస్తున్నారని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలోని మాధవనగర్ కాలనీలో సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సర్వేను గ్రామాలలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ విష్ణు, కారు రమేష్, నటరాజ్, సుమన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ- పర్వతగిరి

నేడు హనుమకొండ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జరిగే సి.ఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం వరంగల్ జిల్లా సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రైతులకు అగ్రికల్చర్ విద్యార్థులు

లాభసాటి వ్యవసాయంపై సూచనలు చేయాలి

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ ప్రొఫెసర్ బలరాంనాయక్

రైతులతో మమేకమై పంట సాగులో మేలుకోవలపై ఆరా

90 రోజులు పంటల క్షేత్రస్థాయి సందర్శన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు లాభసాటి వ్యవసాయంపై సూచనలు చేయాలని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ ప్రొఫెసర్ బలరాంనాయక్ సూచించారు. సోమవారం రేవాప్ రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల డాక్టర్ ఎం బలరాంనాయక్ మాట్లాడారు. అగ్రికల్చర్ విద్యార్థులు రైతులతో మమేకమై రైతులు సాగు చేస్తున్న పద్ధతులను అవలంబించి తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా సూచనలు చేయాలన్నారు. ప్రతి గింజ తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి ఇచ్చి తక్కువ ఖర్చుతో రైతుకు ఎక్కువ లాభాలు పొందేలా విద్యార్థులు ఆలోచించి రైతుకు లాభదాయకమైన పంటలను సూచించాలని ఆయన కోరారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం రావిస్ వ్యవసాయ కళాశాల విద్యార్థులకు వరమవుతుందని, 90రోజుల పాటు రైతులతో మమేకమై పంట సాగులో అవలంబిస్తున్న మెలకువలు గురించి తెలుసుకోవడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని వరంగల్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు చెందిన బిఎస్సి అగ్రికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పర్వతగిరి, కలవల, ఇనుగుర్తి, అమీనాపురం, కంబాలపల్లి, బయ్యారం గ్రామాల్లో పంటల సాగు పద్ధతుల ప్రదర్శన, రైతుకు అవగాహన కల్పించేలా ఎగ్జిబిట్లను తయారు చేసి అవగాహన కల్పించారు.విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న వ్యవసాయ విజ్ఞానా అనుభవాలను రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎలా ఉంటాయో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కెవీ కెవికె మాలతీ తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ సంతోష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల నుండి డాక్టర్ ఎన్ కిషోర్‌కుమార్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ క్రాంతికుమార్, కేసంద్రం వ్యవసాయ శాఖ ఈవో బి వెంకన్న ఎఇఓ రాజేందర్ ఏఈఓ లావణ్య ఏఈ విద్యుత్ శాఖ ఏఈ రాజు, రైతు నాయకులు బొబ్బల యాకుబ్‌రెడ్డి, ఆకుల సుధాకర్, వెంకన్న, కూన శ్రీనివాస్, వెంకట్రాం నరసయ్య, రమేష్ రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకోం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గార్ల



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన చేస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతూ అభివృద్ధిలో ముందుకు దూసుకువెళ్తుంటే అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రభుత్వం, అధికారులపై అభివద్ధిని అడ్డుకుంటూ దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్‌లాల్ హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మూసినది సుందరీకరణపనులు జరిగితే కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని దాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి రాజకీయం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీతో కుమ్మక్కై కుట్ర రాజకీయాలు చేస్తుందని దీని కి ఉదాహరణగా గవిచర్ల ఘటన అని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో గుర్తురాని గిరిజనులు మాజీ ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియకు నేడు గుర్తుకొస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమాయక గిరిజనులపై దాడి చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని, లేనిచో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల టి.కష్ణగౌడ్, షంషాద్ బేగం,బానోత్ హతిరాం నాయక్,యాకుబ్ పాషా,వై. రాజశేఖర్, వెంకటేశ్వర్లు, భీముడు,బాబు, నరసింహారావు,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సన్నధాన్యానికి రూ.500బోనస్

మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందజేస్తుందని తొరూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందేలా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో వెలుగు మురళి, హనుమాన్ల నరేందర్‌రెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం

జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు 205 కోట్ల నిధులను విడుదల చేయడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎయిర్‌పోర్ట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని, ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా సంవత్సర కాలంలోపే ఎయిర్పోర్ట్ కు నిధులు కేటాయించి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. రాష్ట్రంలో రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. సంక్షేమ పథకాలను ముందుకు తీసుకొస్తూనే యువతను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ తరాలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దేలా మూసి ప్రక్షాళనతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు ఎయిర్‌పోర్టు విషయంలో ఒక సంచలమైన ముందడుగు వేసి నిధులు కేటాయించి వరంగల్ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, విమర్శ చేయడం సరికాదని అన్నారు.కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబు, భాస్కర్, రమేష్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన వేళ ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-వరంగల్

సీఎం రేవంత్‌రెడ్డి నేడు వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో ట్రాఫిక్ మళ్లింపుతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ తెలిపారు. అందువల్ల హైదరా బాద్, ఖమ్మం, హుజురాబాద్, ములుగు అపై ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు క్రింది తెలిపిన విధంగా ఆయా మార్గాల్లో ప్రయాణించా ల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వాహనదా రులకు సూచించారు. హుజురాబాద్ వైపు నుండి హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు వెళ్లే వాహనాలు చింతగట్టు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్‌కు వెళ్లాల్సి ఉంటుంది. కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మంకు,పరకాల, ములుగు మార్గాల నుండి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్‌కు వెళ్లాల్సి ఉంటుంది.కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మం కు వెళ్లవలసి ఉంటుంది. వర్ధన్నపేట అపై మార్గాల నుండి హైదరాబాద్, కరీంనగర్, ములుగు, పర్కాల, భూపాలపల్లి వెళ్లే వాహనాలు పున్నేలు క్రాస్ నుండి డైవర్షన్ తీసుకోని ఐనవోలు, కరుణాపురం ఓ.ఆర్.ఆర్ మీదుగా పోవాల్సి వుంటుంది.పైన సూచించిన మార్గాల మీదుగా వారి, వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా హనుమ కొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వచ్చే వాహనాలు కింద తెలిపిన మార్గాల మీదుగా రావల్సి వుంటుంది. హుజురా బాద్ వైపు నుండి వచ్చే వాహనాలు చింతగట్టు వద్ద ఆర్ పైకి ఎక్కి ఉనికిచర్ల క్రాస్ రోడ్, వడ్డేపల్లి చర్చి రిజిస్ట్రేషన్ ఆఫీస్ తెలంగాణ జంక్షన్ వడ్డేపల్లి రోడ్ నుండి సర్క్యూట్ గెస్ట్‌హౌస్ వద్ద ప్రజలను దింపి ఖాళీ వాహనాలను ఓల్డ్ బస్ డిపో వద్ద తమ వాహనాలను పార్కింగ్, చేయాల్సి వుంటుంది. హనుమకొండ ములుగు భూపాల్ పల్లి నుండి వచ్చే వాహనాలు పెద్దమ్మగడ్డ డైవర్షన్ నుండి కేయూసి జంక్షన్, 100 ఫీట్ల రోడ్ మీదుగా గోపాలపూర్ జంక్షన్ తిరుమల జంక్షన్ ఎక్సైజ్ కాలనీ ఐలాండ్ వద్ద దించి ఖాళీ వాహనాలను ఎక్సైజ్ కాలనీ 1లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది.నర్సంపేట వైపు నుండి వచ్చే వాహనాలు చింతల్ బ్రిడ్జ్ ఆర్టీఏ హంటర్ రోడ్ మీదుగా నీలిమా జంక్షన్, తెలంగాణ జంక్షన్ వద్ద దింపి తమ వాహనాలను సూచించిన ప్రదేశం లో పార్కింగ్ చేయాల్సి వుంటుంది.మామునూరు నుండి వచ్చే వాహనాలు ఆర్టీఏ జంక్షన్, ఉర్సు గుట్ట సీఎస్ఆర్ గార్డెన్స్ మీదుగా హంటర్ రోడ్ నీలిమా జంక్షన్, తెలంగాణ జంక్షన్ వద్ద వద్ద దించి ఖాళీ వాహనాలను విష్ణుప్రియ గార్డెన్స్ లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుం డి.ఘనుపూర్ ఆపై మార్గాల నుండి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా ఉనికిచర్ల ఎక్స్ రోడ్ వడ్డేపల్లి చర్చి ప్రశాంతినగర్ పార్క్ తెలంగాణ జంక్షన్ మీదుగా ఏ టు జెడ్ వద్ద దించి ఖాళీ వాహనాలను తెలంగాణ జంక్షన్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది.ఈ ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 9గంటల నుండి సాయంత్రం మీటింగ్ ముగిసే వరకు కొనసాగించబడతాయి. ఈ నెల 19వ తారీకున ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వరంగల్ ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మళ్ళింపు మరియు ఆంక్షలు వున్నందున వాహనదారులు అవసరం వుంటే తప్ప తమ వాహనాలను రోడ్‌పైకి తీసుకరావద్దని,ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. 19 వ తేదీన ట్రైసిటీస్ లోకి ఎటువంటి భారీ వాహనాలను (రెడిమిక్స్ వాహనాలు,డీసీఎం లారీలను)అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేసారు.

హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా మారగాని కృష్ణ నియామకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా కేసముద్రం స్టేషన్‌కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాదంగ్‌పేట్, షాద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు హైకోర్టు న్యాయవాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2005నుంచి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్‌గా నియామకం కావడం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



ఘనంగా శివాలయ వార్షికోత్సవం

-పూజల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ దంపదులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తాళ్లఊకల్ ఉమామహేశ్వర ఆలయం 3వ వార్షికోత్సవాన్ని భక్తుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయల ప్రధాన అర్చకులు రఘురాంశర్మ, సహాయ అర్చకులు చంద్రశేఖరాచార్యులు ఆధ్వర్యంలో విశేషమైన అభిషేకాలు, లక్ష్మీ గణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. హోమంలో మరిపెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ దంపతులు చాపల యాదగిరిరెడ్డి రజిత, చాపల శ్రీనివాస్‌రెడ్డి రమ, బొలగాని శ్రీనివాస్ నాగమణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వీఆర్వో భిక్షపతి తల్లి జివ్వాజీ లక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పొమవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కీర్తి సుధాకర్ ఉట్కూరి రాజు, జనగాం వెంకట్,సముద్రాల మల్లయ్య,కీర్తి రజిని, దొనికల రాజు,రవి జగదీష్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవనాభతి ఇవ్వాలి

నవతెలంగాణ-చిన్న గూడూరు

వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భతి ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గుండంరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి గతేడాది ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 6గ్యారంటీలను అమలు చేస్తామని, వ్యవసాయ కూలీలకు జీవన భతి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. వ్యవసాయ రంగంలో సన్న, చిన్నకారు రైతులు 50శాతానికి పైగా వ్యవసాయ ఉత్పత్తిలో మహిళా కార్మికులు అధికంగా ఉన్నారన్నారు. వ్యవసాయ కార్మికులకు నెలకు రెండువేల పెన్షన్ వర్తింపజేయాలని, ఆసరా పెన్షన్లు రూ.4000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, నారాయణ, జానీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. మండలంలోని నాంచారి మడూర్ గ్రామానికి చెందిన శీల యాకయ్య అనే వ్యక్తికి నాంచారి మడూర్ డబుల్ బెడ్రూమ్స్ వద్ద కారు అతివేగంగా వచ్చి యాకయ్యను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో ప్రమాదం జరిగిన సంఘటన చుట్టుపక్కల వారు తెలుసుకొని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.



సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కుటుంబ సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. పర్వతగిరి మండలం పర్వతగిరి, నారాయణపురం, కల్లెడ గ్రామాలలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్ సూపరిండెంట్ రూపేష్, ఎంపీఓ పాక శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, ఎన్యూమరేటర్, మాంకాళి రామస్వామి,కారోబార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం నవంబర్ 19, 2024
www.navatelangana.com

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రంలోని అంగడి ప్రాంగణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ మాదిగ ఆధ్వర్యంలో రాయపర్తి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఐత జంపి, ప్రధాన కార్యదర్శిగా గారె సురేష్, ఉపాధ్యక్షులుగా దాసరి వెంకన్నను ఎన్నుకున్నారు. తదుపరి ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా వశపాక కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా కందుకూరి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పెండ్లి వరుణ్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఐత జంపి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పదవి ఇచ్చిన కందికట్ల విజయ మాదిగ, అయిత రాజు మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి రాజశేఖర్, గారే బాబు, మహేందర్, కిరణ్ అనిల్ ఉపేందర్ రాహుల్ రవి రాజు రాజేష్ చింటూ రాము రవి కిరణ్ బోసు ప్రభాస్ పాల్గొన్నారు.



శివాలయ అభివద్ధికి లక్ష రూపాయల విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ పర్వతాల శివాలయం అభివద్ధి కోసం పర్వతగిరి వాస్తవ్యులు గడుదాసు శేఖర్ రూ.1 లక్ష రూపాయల చెక్కును శ్రీపర్వతాల శివాలయం ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావుకు సోమవారం గుడి ఆవరణలో విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, చిదురాల వేణుగోపాల్, రంగు కుమార్, ఫర్టిలైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామంలో ఇటీవల మరణించిన షేక్ యాకూమియా, మహమ్మద్ జానీ కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు బియ్యం అందజేసి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, తొర్రి కుమార్‌యాదవ్, దోని సంపత్,శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ- ములుగు

బాల్యవివాహల చట్టాల గురించి, పోక్సో చట్టాల గురించి, ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారంగా సోమవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ఇంచర్ల గ్రామ సమీపంలో ఉన్న అంజన పైప్స్ కంపెనీ ని సందర్శించి, బాలకార్మికుల నిర్మూలనకై పాటుపడాలని,చిన్న పిల్లలతో పనిచేయించడం నేరం అని, అలాగే బాల్యవివాహల చట్టాలగురించి, పోక్సో చట్టాల గురించి, ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

నెక్కొండలో నిలిచిపోయిన సీసీఐ పత్తి కొనుగోళ్లు

గోప్యంగా సీసీఐ జీఎం అర్జున్‌దేవ్ తనిఖీలు

జీఎం తనిఖీలో ప్రైవేట్ పత్తి నిల్వలపై అసంతృప్తి, ఆగ్రహం

సీసీఐ పర్చేజింగ్ అధికారి సుశీల్‌పై బదిలీ వేటు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని రెండు జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోళ్లు సోమవారం నిలిచిపోయాయి. రెండు రోజుల సెలవుల అనంతరం రైతులు మార్కెట్ పరిధిలోని రెండు జిన్నింగ్ మిల్లులకు వాహనాల్లో పత్తిని తరలించగా వాహనాలు జిన్నింగ్ మిల్లులు ఎదుట ఉదయంనుంచే క్యూ కట్టాయి. రైతులకు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు నిలిచిపోయిన విషయం తెలియక ఉదయంనుండి నిరీక్షించడంతోపాటు పడిగాపులు కాసారు. ఆలస్యంగా కొనుగోళ్ల నిలిపివేసినట్లు చెప్పడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు యాజమాన్యంతో గోడవకు దిగారు. చేసేదేమి లేక అన్నదాతలు తమ కష్టాన్ని ప్రైవేట్ పాలు చేశారు. మరోరోజు వేచి చూద్దామంటే వాహనాల కిరాయి భారంగా మారడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల వైపు మొగ్గుచూపారు. దీంతో గరిష్ట మద్దతు ధర రూ.7500 చెల్లిస్తున్న సీసీఐ, వ్యాపారులకు విక్రయించగా రూ.6500 లోపు మాత్రమే చెల్లింపు చేయడంతో రైతులు ఒక్కో క్వింటాకు వెయ్యికి పైగా నష్టపోయారు. గిట్టుబాటు ధర రాకపోగా తక్కువకు విక్రయిచడంతో ఆవేదన చెందారు.

సీసీఐ అధికారి సుశీల్‌పై బదిలీ వేటు:

సీసీఐ కొనుగోలు కేంద్రాలు జిన్నింగ్ మిల్లులో ప్రైవేట్ పత్తి నిల్వలు ఉండడంతోపాటు బేళ్ల రవాణా నిలిచిపోయిన కారణంగా నిర్లక్ష్యంగా వ్యవహించిన సీసీఐ పర్చేజింగ్ అధికారి సుశీల్‌పై బదిలీ వేటుపడింది. మూడు రోజుల క్రితం శుక్రవారం సీసీఐ కొనుగోలు కేంద్రాలను సీసీఐ జనరల్ మేనేజర్ అర్జున్ దేవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈక్రమంలో కొనుగోలు కేంద్రాల్లో ప్రైవేట్ పత్తి నిల్వలను గుర్తించడంతోపాటు బేళ్ల రవాణా నిలిచిపోవడం, అధికారి నిర్లక్ష్య వైఖరి గుర్తించి జీఎం ఆ అధికారి సుశీల్‌ను బదిలీ చేయడంతోపాటు వివరణివ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇప్పటిదాకా జరిపిన కొనుగోళ్లు పూర్తిచేసి బదిలీపై వచ్చిన అధికారి అనిల్‌కు అప్పగించాలని జీఎం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. నేడు మంగళవారం సైతం సీసీఐ కొనుగోలు బంద్ చేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి చెప్పారు.

వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపు

గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-నెక్కొండ



అన్నదాతలు పండించిన ధాన్యంకు ప్రభుత్వ కొనుగోళ కేంద్రాల్లో మద్దతు ధరతోపాటు ప్రభుత్వం భోనస్ చెల్లిస్తున్నందున రైతులు కొనుగోళ కేంద్రాల్లోనే ధాన్యంను విక్రయించాలని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మార్కెట్ యార్డులో ఇందిరాగాంధీ పథకం భాగ్యలక్ష్మీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సోంటిరెడ్డి రంజిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యంను గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. తేమశాతం, చెత్త, తాలు, మట్టిపెల్లలు, రంగుమారిన ధాన్యం లేకుండా చూడాలన్నారు. రైతులు విక్రయించిన ధాన్యంను వెంటనే కొనుగోలు కేంద్రంలో ఆన్‌లైన్ చేసి చెల్లింపులు అనుసంధానం చేయబడిందన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, రమేష్‌యాదవ్, నర్సింహాస్వామి, దొడ్డ విజయ్, ఖలీల్, ఏపీయం శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి క్రిష్ణమీనన్‌రావు ,మండల సమైఖ్య అధ్యక్షులు లావణ్య, మార్కెట్ సూపర్‌వైజర్ భాస్కర్, గ్రామైఖ్య సంఘం అధ్యక్షులు శ్రీదేవి, సీసీ రవీందర్, వివోఏ కొంకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ



ఈనెల 29న నర్సంపేటలో చేపట్టే సీపీఐ(ఎం) 20వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) నెక్కొండ, పర్వతగిరి, చెన్నరావుపేట మండలాల ఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి కోరారు. నెక్కొండలో సోమవారం జిల్లా మహాసభల కరపత్రాలను ఆయన మండల నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం ఆందేళన, పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుచేయకపోగా ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను నీరుగారుస్తుందన్నారు. బిజెపీ ప్రభుత్వం ప్రైవేటీకరణపేరుతో రైల్వే, బ్యాంకింగ్, బొగ్గు, విమానం, ఎల్ఐసీ,బిఎస్ఎన్ఎల్ వంటి సంస్థలను దేశసంపద కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు లింగాల మల్లయ్య, మాదాసి యాకొబు, మొగులోజ్ శారద, జిల్లా రమేష్, జన్ను రమేష్ పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు మత్స్యకారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిక్కుడు రాముడు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, నాయకులు నీరటి చంద్రయ్య, దాసరి మధు, జీడి మనోహర్, జీడి సోమయ్య, మహంకాళి సత్తయ్య, రేగుల సోమయ్య, సేరు సోమయ్య, దాసరి యాకయ్య, మహంకాళి శ్రీనివాస్, మామిండ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.